ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం
: fb.com/vaartha Digital
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 45 పేజీలు: 08+4 వెల: 6.50

భారత్, అమెరికా సంబంధాలు
మరింత పటిష్టం
రూ. 400 కోట్ల పన్ను చెల్లించిన అయోధ్య ట్రస్టు

సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్

న్యూజిలాండ్, భారత్ మధ్య రక్షణ సహకారం
ప్రధాని మోడీతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ 2లో

స్వర్ణాంధ్రకు పది సూత్రాలు

- ప్రతి నియోజకవర్గానికి విజన్ డాక్యుమెంట్
- త్రిభాషా విధానంపై రాద్ధాంతం వద్దు
- పాలనా వ్యవస్థలో తెలుగు భాషకే ప్రాధాన్యం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్‌పై వివరించిన సిఎం చంద్రబాబు


సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో పరిపాలనలో వ్యవస్థలో తెలుగు భాషను వినియోగించడానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలో చదివి రాణించిన వారే ఎక్కువ అని అన్నారు. భాష ద్వేషించడానికి కాదు ఉపాధి కోసం ఎన్నో భాషలు నేర్చుకోవాలన్నారు. మాతృభాష తెలుగు, హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళ్తున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది. త్రిభాషా విధానాన్ని ఎందుకు ద్వేషించాలన్నారు. స్వర్ణాంధ్రకు పది సూత్రాలు అనుసరిస్తామని మళ్లీ, మళ్లీ చెప్పడమే కాదు, కార్యచరణను చేపడతామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారానికి 10 సూత్రాలు, స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలుగా పేదరికం లేని సమాజం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యంమానవ వనరుల అభివృద్ధి,.. నీటి భద్రత, ఫార్మర్ అగ్రిటెక్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు,ఇంధన వనరుల సమర్థ వినియోగం,. నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్‌గా గుర్తించాలన్నారు.

2047 విజన్ డాక్యుమెంట్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. విజన్ డాక్యుమెంట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని సీఎం వెల్లడించారు. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకువచ్చామని గుర్తు చేసారు. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందన్నారు.

2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోడీ అమలు చేస్తున్నారు. అందుకే ఎపి కూడా అభివృద్ధి దిశగా అడుగులేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. ఎమ్మెల్యేలను భాగస్వాములు చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించామన్నారు. 2047 నాటికి ఎపి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారటమే లక్ష్యమని స్పష్టం చేసారు. అలాగే 308 లక్షల కోట్ల రాష్ట్రస్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశామన్నారు. ప్రతీ ఏటా 15శాతం వృద్ధిరేటుతో 55లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. దీనిపై లేని పోని రాజకీయాలు చేయటం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గాల వారీగా విజన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చైర్మన్‌గా ఈ కమిటీ నియామకం అవుతుందన్నారు. ఒక ఎంబిఎ చదివిన నిపుణుడ్ని కూడా విజన్ అమలు కోసం నియమిస్తామని సిఎం తెలిపారు. >>2

సోమవారం మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు

- చేనేత కార్మికుల ఇళ్లకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- సిఆర్‌డిఎ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం
- వైఎస్సార్ కడప జిల్లా పేరు పునరుద్ధరణ
- పలు అంశాలను ఆమోదించిన కేబినెట్ సమావేశం

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లులు అమలు చేసేందుకు మంత్రిమండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది, రాష్ట్రం యూనిట్‌గానే బిల్లు అమలు చేయాలన్న సిఎం చంద్రబాబు ప్రతిపాదనకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ సోమవారం మధ్యాహ్నం తరువాత నుంచి జరిగింది. మొత్తం 20 అంశాల అజెండాగా చర్చ చోటుచేసుకుంది. ఎస్ఐపిబిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి ఓకే చెప్పింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200ల యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సిఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలాచేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతథంగా ఆమోదిద్దామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. గ్రూప్ 1 కేటగిరిలో రెల్లి ఉపకులాలకు ఒక శాతం, గ్రూప్ 2లో మాదిగ ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్ 3 మాల ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు జరపాలని నిర్ణయించారు.

రోస్టర్ పాయింట్లను 200గా ప్రభుత్వం నిర్ణయించింది. బేడ బుడగ జంగాలను రెల్లి ఉప కులాల్లో చేర్చాలని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 20వ తేదీన జాతీయ ఎస్సీ కమిషన్‌కు తీర్మానాన్ని పంపించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. 2026 సెన్సెస్ రాగానే జిల్లాల వారీగా అమలు జరిపే అంశాన్ని పరిశీలిద్దామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చించనున్నారు. అదే రోజు తీర్మానాన్ని నేషనల్ ఎస్సీ కమిషన్‌కు పంపాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు రాజధానిలో భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు ఆమోదించింది. నంబూరులో వివిఐటియు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యువబుల్ >>2

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

ఏప్రిల్ 1దాకా కొనసాగింపు

విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ వ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. సామాన్యశాస్త్రం పరీక్షలు మినహా మిగతావి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1 వరకు ఇవి కొనసాగనున్నాయి. సుమారు 6.50 లక్షల మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యారు. తొలిసారి ఆంగ్లమాధ్యమం, ఎన్‌సీఆర్‌టీ సిలబస్‌తో కలిపి విద్యార్థులు పరీక్షలు రాసారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంగ్లమాధ్యమంలో సుమారు 5,64,064 మంది విద్యార్థులు.తెలుగులో మాధ్యమంలో సుమారు51,000ల మంది పరీక్షలకు హాజరు అయ్యారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో విద్యార్థు >>2

విఆర్, సస్పెన్షన్ వేర్వేరు

విఆర్‌లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశం పరిశీలిస్తున్నాం: హోంమంత్రి అనిత

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరిపైనా కక్ష సాధింపుకు పాల్పడేది కాదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలత, సానుభూతితో వ్యవహరిస్తుందన్నారు. శాసనమండలిలో వైఎస్ఆర్సీ ఎంఎల్సీ ఏసురత్నం ప్రశ్నకు బదులిచ్చిన హోం మంత్రి టిడిపి సానుభూతిపరులని భావించి గతంలో పోలీసులను విఆర్‌లో ఉంచారన్నారు. మా కూటమి ప్రభుత్వ సంస్కృతి, విధానం అది కాదు 2014-19 సమయంలో వీఆర్‌లో ఉన్నా 50 శాతం జీతాలు వీఆర్‌సాకుతో గత వైఎస్సార్సీ ప్రభుత్వం పైసా ఇవ్వలేదు. జగన్ పాలనలో కొందరు పోలీసులను నాలుగేళ్లపాటు విఆర్‌లో ఉంచారు. ప్రస్తుతం 199 మంది పోలీసులు విఆర్‌లో ఉన్నారుమా ప్రభుత్వంలో ఆరోపణలు,వివాదాస్పద నిర్ణయాలప్పుడే విఆర్‌లో ఉన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. విఆం అంటే కూటమి ప్రభుత్వంలో వెయిటింగ్ పీరియడ్ మాత్రమే.

విచారణ పూర్తై అనుమతిరాగానే పెండింగ్ బిల్లులు,శాలరీలు ఒకేసారి చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఏళ్లకేళ్లు జీతాలివ్వకపోతే ఏం చేశారని ఎంఎల్‌సీ ఏసురత్నాన్ని ప్రశ్నించిన హోంమంత్రి ఇప్పుడు పోలీసులు గుర్తొచ్చారా? అప్పుడేం చేశారో చెప్పాలన్న హోంమంత్రి వైఎస్ఆర్సీ ఎంఎల్సీగా ఉండి కూడా నాడెందుకు మౌనంగా ఉన్నారు? విఆర్‌లో శాంక్షన్డ్ పోస్టులు 26 ఉన్నాయ్, వారికి జీతాలు ఆగవు. డిప్యుటేషన్ వేకెన్సి కింద ఎసిబి, విజిలెన్స్‌లో సేవలు వినియోగించుకుంటాం. పోలీసు అయ్యుండి సాటి పోలీసుల గురించి నాడెందుకు ప్రశ్నించలేకపోయారు? సరెండర్ లీవ్, జీతాలు ఇవ్వలేదు, ఒకటో తేదీన ఇవ్వలేదు, భద్రత కల్పించలేదు..అప్పుడేం చేశారు?మానవతా దృక్పథంతో పోలీసులసంక్షేమానికి కృషిచేస్తున్నాం. విఆర్‌లో ఉన్నవారికి పూర్తి జీతాలివ్వమన్న శాసన మండలి ఛైర్మన్ సూచనలను పరిశీ >>2

సునీత, విల్మోర్ నేడు ఫ్లోరిడా తీరానికి చేరిక!

ఎట్టకేలకు రోదసి నుంచి భూమికి చేరుకొంటున్న వ్యోమగాములు

సక్రమంగా ప్రయాణిస్తున్న స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక

వాషింగ్టన్, మార్చి 17: అంతరిక్షంలో సుమారు 9 నెలలపాటు గడిపిన భారత సంతతికి చెందిన సునీతావిలియమ్స్ మరోవ్యోమగామి బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి చేరుకుంటున్నారు. మరికొన్ని గంటల్లోనే వారి తిరుగుపయనం ప్రారంభం అవుతుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమిమీద ల్యాండ్‌అవుతారు. వారి రాకపై నాసా తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీరిద్దరికోసం రోదసిలోకి వెళ్లిన స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూడ్రాగన్ ఆదివారం విజయవంతంగా భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంతో అనుసంధానం అయింది. క్రూ-10 మిషన్‌లో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరుగా అంతరిక్షకేంద్రంలోకి ప్రవేశించారు. దీనితో సునీత రాకకు మార్గం సులువయింది. ఈమేరకు రిటర్న్ షెడ్యూలును నాసా తాజాప్రకటనలో వెల్లడించింది. క్రూడ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్‌మూసివేత సోమవారం రాత్రి 10.45 గంటలకు మొదలయింది. అర్ధరాత్రి 12.45 గంటలకు అంతరిక్షకేంద్రం నుంచి క్రూడ్రాగన్‌వ్యోమనౌక అన్‌డాకింగ్ ప్రక్రియ >>2

స్కాంలపై విచారణ జరుపుతాం

గత ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేస్తాం

అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం: మంత్రి సత్యప్రసాద్

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి: గత ప్రభుత్వ కాలంలో జరిగిన రెవెన్యూ వ్యవస్థలో జరిగిన కుంభకోణాలపై విచారణను జరిపిస్తామని శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంగా రిజిస్ట్రేషన్. స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వ కాలంలో కుంభకోణం జరగని రంగమంటూ లేదు. ల్యాండ్, శాండ్, లిక్కర్, ఎడ్యుకేషన్, గనులు ఒక్కటేమిటీ.. అన్ని రంగాల్లోనూ అవినీతే వైఎస్సార్సీ నేతలు చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో నిగ్గు తేలుస్తామని ప్రతి అన్నారు. సిఎంగా జగన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థను అస్థవ్యస్తం చేశారు.

పురాణాల్లో ఒక్క బకారుసుడే ఉండేవాడు కానీ జగన్ రెడ్డి పాలనలో ఒక్కొ ఊరికి ఒకరిద్దరికి మించి బకాసురులు తయారయ్యారు. పాలకుడు అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు సంరక్షుడు కానీ జగన్ రెడ్డి పాలకుడిగా మారిన తర్వాత నిర్వచనమే మారిపోయింది. పాలకుడు అంటే ప్రజా ఆస్తులను ఇష్టానుసారం దోచుకునేవాడు అన్నట్లుగా మారింది. జగన్ రెడ్డి సర్కార్‌లో కీలక వ్యక్తిగా ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూ దోపడీకి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 104 ఎకరాల భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నాడు. ఒక్క ప్రాంతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన భార్య స్వర్ణలత, కొడుకు ఎంపీ మిథున్ రెడ్డి, తమ్ముడు ద్వారకానాథ రెడ్డి, వారి బినామీల చెరలో దాదాపు 238 ఎకరాల భూములు ఉన్నట్లు ప్రభుత్వ తనిఖీల్లో వెలుగుచూసింది.తిరుపతి నడిబొడ్డున ఏకంగా రూ.100 కోట్లకు పైగా విలువైన మూడెకరాల బుగ్గ మఠం భూముల్ని ఆక్రమించి దాని చుట్టూ దర్జాగా ప్రహరీ గోడ కట్టేశాడు.చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లి గ్రామంలో 982 ఎకరాల ప్రభుత్వ భూములను వైఎస్సార్సీ ప్రభుత్వ కాలంలో పట్టాభూములుగా మార్చారు.

ఇందులో 600 ఎకరాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు రాయించుకున్నారు. తన కుంభకోణాలు బయటపడతాయని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను తగులబెట్టించిన పెద్దిరెడ్డి 55 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను అక్రమించిన సకలశాఖల సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రభుత్వ భూములతోపాటు దళిత భూములను అక్రమించుకున్న ధర్మవరంమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి 165 ఎకరాల >>2

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు
తిరుమలేశుని దర్శనాలు

వారంలో నాలుగు రోజులు అనుమతి

తిరుమల,మార్చి 17ప్రభాతవార్త ప్రతినిధి: విమర్శలు, వాదోపవాదాలు.. ప్రతిఘటనలతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. వారంలో నాలుగురోజులు వారినుండి వచ్చే లేఖలను స్వీకరించి ప్రాధాన్యతను బట్టి విఐపి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు జారీచేసేలా చూడనున్నారు. వారంలో నాలుగురోజులు తెలంగాణ లేఖలకు దేవుని దర్శనాల అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈనెల 24వతేదీ నుండి ఈ విధానం తిరుమలలో అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి టిటిడి అధికారులకు కీలక ఆదేశాలందాయి. రానున్న వేసవిసెలవుల సమయంలోనే తెలంగాణ ప్రజలు తీసుకువచ్చే >>2

నేటినుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు

విజయవాడ మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నేటినుంచి నుంచి మూడు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఇందుకుగాను స్పీకరు అయ్యన్నపాత్రుడు ఆదేశాలను అనుసరించి క్రీడామంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు స్వయం పర్యవేక్షణలో పోటీల నిర్వహణకు వీలుగా అన్ని కోర్టులు సిద్ధం చేసారు. మంగళవారం సాయంత్రం నుంచి జరగనున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు, మంత్రులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఇప్పటికి అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి మొత్తం 173 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. కొందరు రెండు మూడు ఆటల్లోనూ పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచారు. క్రికెట్, క్యారమ్స్, కబడ్డీ, షటిల్ బ్యాట్మింటన్, టెన్సిస్, టేబుల్ టెన్సిస్ టెన్నికాయిట్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం బ్యాట్మింటన్‌లో పాల్గొనే అవకాశముంది. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు షటిల్, వాలీబాల్ ఆడనున్నారు.

మంత్రి లోకేశ్ క్రికెట్, వాలీబాల్, షటిల్‌లో పాల్గొంటారు. మరోమంత్రి అచ్చెన్నాయుడు త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీల్లో పేర్లను నమోదు చేసుకున్నారు. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి షటిల్, టెన్నికాయిల్, త్రోబాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పాల్గొననున్నారు.

బ్యాడ్మింటన్‌లో పాల్గొననున్న సిఎం చంద్రబాబు!

అన్నింటిలోకి క్రికెట్ ముందువరుసలో ఉంది. ఇందులో 31 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పీవీజీఆర్ నాయుడు, యార్లగడ్డ వెంకట్రావు ఎంఎస్ రాజు తదితరులు ఉన్నారు. షటిల్ బ్మాట్మింటన్, వాలీబాల్‌కు 25 మంది చొప్పున పేర్లను నమోదు చేసుకున్నారు. షటిల్ బ్యాట్మింటన్‌లో ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు మంత్రులు నారా లోకేశ్ టిజి భరత్ వాసంశెట్టి సుభాష్ టిడిపి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ జనసేన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ సుందరపు విజయకుమార్ తదితరులు పాల్గొంటారు. వాలీబాల్ పోటీల్లో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మంత్రులు లోకేశ్ అచ్చెన్నాయుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అచ్చెన్నాయుడు పేర్లు నమోదు చేసుకున్నారు. మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌ఫుట్, క్యారమ్స్ షటిల్ బ్యాట్మింటన్ టెన్నిస్ టెన్నికాయిట్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్ క్రీడలను నిర్వహించనున్నారు. షాట్‌ఫుట్ షటిల్ బ్యాట్మింటన్, త్రోబాల్ టగ్ ఆఫ్ వార్‌లో >>2

18-03pg2exHMNWJQEC.qxd:18-03pg2exHMNWJQEC.qxd 18/03/25 11:58 PM Page 1



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్

న్యూజిలాండ్, భారత్ మధ్య
రక్షణ సహకారం

న్యూఢిల్లీ, మార్చి 17: ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోమని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేసారు. 2019లో క్రైస్ట్‌చర్చ్ నగరంపై జరిగిన దాడి అయినా 2008లో ముంబయిపై జరిగిన దాడి అయినాసరే తమ వైఖరి ఒకటే అని అన్నారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదులకు వ్యతిరేకంగాజరిగే పోరాటంలో సహకారాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. మనదేశంలో పర్యటిస్తున్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్‌తో భేటీ అనంతరం మోడీ ఉగ్రవాదంపై భారత్ స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. న్యూజిలాండ్‌లో కొన్ని శక్తులు భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని ఆదేశప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇక భేటీలో భాగంగా వాణిజ్యం, రక్షణ,విద్య, వ్యవసాయం వంటి రంగాలపై వారిమధ్య చర్చలుజరిగాయి.

రక్షణరంగంలో రెండుదేశాలమధ్య సహకారం కొనసాగించేదిశగా ఒక ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం చర్చలు ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఈ ఒప్పందంతో ఇరుదేశాలకు ఉపయోగపడే విధంగా ఉభయతారక వాణిజ్యసామర్థ్యం పెరుగుతుందని, పాడిపరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్; ఫార్మా వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేసారు. తాము అభివృద్ధి వాదాన్ని కోరుకుంటునానమని విస్తరణవాదాన్ని కాదని రెండుదేశాలు వెల్లడించాయి. 2019లో క్రైస్ట్‌చర్చ్ నగరంలోని మసీదుపై జరిగిన ఉగ్రదాడి ఘటనలో 51 మంది ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దాడినే ప్రస్తుతం మోడీ ప్రస్తావించారు.

స్వర్ణాంధ్రకు పది సూత్రాలు

>> అలాగే ఈ విజన్ లక్ష్యాల సాధన కోసం ర్యాంకింగ్‌లు కూడా ఉంటాయన్నారు. ప్రతీ మూడు నెలలకూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో దీనిపై సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సర్వేలు కూడా నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. రియల్ టైమ్ పీ4 డాష్ బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలను కూడా రియల్ టైమ్‌లోనే భాగస్వామ్యులను చేస్తున్నామని సిఎం వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను తీసుకునే నిర్ణయాల్లో మార్పు చేర్పులు చేస్తామన్నారు. పి4ను ఉగాది రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మొత్తంగా 35 లక్షల మంది పేదరికంలో ఉంటే మొదటి దశలో 20 లక్షల మంది రెండో దశలో 15 లక్షల మందిని పెడతామన్నారు. వీరికి చేయూత ఇచ్చేందుకు వీలుగా జాబితాను కూడా సిద్ధం చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా పి4 కార్యక్రమం సక్రమంగా అమలు కావాలని తెలిపారు. 2029న ప్రజలకు ఏం చేస్తామో చెప్పి ఎన్నికలకు వెళదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటుతో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.

స్వర్ణాంధ్ర2047 లక్ష్యాలు

ప్రస్తుతం 5.3 కోట్లుగా ఉన్న జనాభా 2047 నాటికి 5.8 కోట్లకు చేరుకుంటుంది. అలాగే 70.6 ఏళ్లుగా ఉన్న సగటు జీవితకాలం 85ఏళ్లకు పెరుగుతుంది. పట్టణ జనాభా 36శాతం 60 శాతానికి చేరుకుంటుంది. 100 శాతం అక్షరాస్యత సాధిస్తాం. నిరుద్యోగ రేటు 4.1శాతం నుంచి 2 శాతానికి తగ్గనుంది. ఎగుమతులు రూ.1.68 లక్ష కోట్ల నుంచి 39.12 లక్షల కోట్లకు వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం చంద్రబాబు అన్నారు.

2029 కల్లా హామీలు నెరవేరుస్తాం

ప్రతి కుటుంబానికి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రతి కుటుంబానికి ఇళ్లు, పారిశుధ్య సౌకర్యం, నీటి సరఫరా, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, డిజిటల్ కనెక్టవిటీ, ఎలక్ట్రిసిటీ, సోలార్ రూఫ్ టాప్, రహదారుల అనుసంధానం, డ్రైనేజీ నెట్వర్క్, వేస్ట్ టు వెల్త్, స్ట్రీట్ లైటింగ్, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తాం. ప్రణాళికల అమలుకు ఫ్రేమ్‌వర్క్ : సచివాలయం, మండలం, మున్సిపాలిటీ, నియోజకవర్గం, జిల్లాల వారీగా విజన్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. పీ4, జీరో పావర్టీ, బ్లూ ఎకానమీ, నాలెడ్జ్ ఇన్నోవేషన్, పాపులేషన్ మేనేజ్మెంట్ వంటి థీమ్ స్పెసిఫిక్ టాస్క్‌ఫోర్స్‌లను స్టీరింగ్ కమిటీ పర్యవేక్షిస్తుంది. చివరి అత్యుత్తమ అధికార కేంద్రంగా లీడర్‌షిప్ కౌన్సిల్ పనిచేస్తుంది.

సంస్థాగత యంత్రాంగం ఏర్పాటు

నియోజకవర్గం స్థాయిలో విజన్ డాక్యుమెంట్ కార్యరూపం దాల్చేందుకు ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యే చైర్మన్‌గా, జిల్లాస్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. వీరికి సహాయంగా ఒక యంగ్ ప్రొఫెషనల్‌ను, జీఎస్‌డబ్ల్యుఎస్ నుంచి ఐదుగురిని నియమిస్తాం. ఈ మొత్తం వ్యవస్థను నియోజకవర్గ విజన్ మానిటరింగ్ యూనిట్ పర్యవేక్షిస్తుంది. ఎమ్మెల్యే, ప్రత్యేకాధికారికి సమర్థత, జవాబుదారీతనం పెంచేందుకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారం చేసుకుని ర్యాంకులను నియోజకవర్గం వారీగా ఇవ్వడం జరుగుతుంది. నెలకోసారి రాష్ట్ర స్థాయిలో ఆయా శాఖలు డిజిటల్ డ్యాష్ బోర్డు ద్వారా పురోగతిని పరిశీలిస్తాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 2 నెలలకు ఒకసారి, ముఖ్యమంత్రి 3 నెలలకు ఒకసారి విజన్ డాక్యుమెంట్ అమలును సమీక్షిస్తారు. మనం తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిల ముందంజన ఉంచుతుందన్నారు.

సోమవారం న్యూఢిల్లీలో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్‌కు గంగాజలం బహూకరిస్తున్న ప్రధాని మోడీ

ఫ్లోరిడా తీరానికి చేరిక!

>> ప్రారంభం అవుతుంది. ఈ వ్యోమనౌక విజయవంతంగా విడిపోయిన తర్వాత మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు భూమికి తిరుగుపయనం అవుతుంది. సాయంత్రం 5.11 గంటలకు భూకక్ష్యలను దాటి కిందకు చేరుతుంది. సాయంత్రం 5.57 గంటలకు ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న సముద్రజలాల్లో స్పేస్ ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. అందులోనుంచి ఒక్కొక్కరిగా వ్యోమగాములను బయటకు తీసుకువస్తామని నాసా వెల్లడించింది. సునీత, విల్మోర్‌లతోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా భూమ్మీదకు రానున్నారు. 2024 జూన్5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో సునీత విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళికప్రకారం వీరు వారంరోజులకే భూమినిచేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ సాంకేతిక సమస్యలతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అప్పటినుంచి సునీత, విల్మోర్‌లు అంతర్జాతీయ రోదసి కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది.

తిరుమలేశుని దర్శనాలు

>> సిఫార్సు లేఖలను అనుమతించి దర్శనాలు చేయించాలని, లేకుంటే తిరుమలకు వచ్చి తేల్చుకుంటామని ఇటీవల ఎంపి రఘునందనరావు ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై ఇప్పటికే తెలంగాణ ప్రజాప్రతినిధులు నుండికూడా అటు సిఎం చంద్రబాబునాయుడుకు, ఇటు టిటిడి పాలకమండలికి పెద్ద సంఖ్యలో వినతులు అందాయి. వీటన్నిటినీ పరిగణనలోనికి తీసుకున్న ప్రభుత్వం ఎట్టకేలకు తెలంగాణరాష్ట్ర ప్రజాప్రతినిధులు పంపే సిఫార్సు లేఖలకు విఐపి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు జారీకి సుముఖత వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వానికి కూడా టిటిడి తెలిపింది.

24నుండి అమలుకానుందిలా!:

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాన్ని కల్పించేందుకు టిటిడి సిద్ధమైంది. విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ సిఫార్సు లేఖలను ఆది, సోమవారాల్లోమాత్రమే స్వీకరిస్తారు. వారికి సోమ,మంగళవారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. ఇక 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ,గురువారాల్లోమాత్రమే స్వీకరిస్తారు. ఈ లేఖలపై ఏరోజుకారోజు దర్శన టిక్కెట్లు జారీచేస్తారు. ఒకరికి ఒక సిఫార్సు లేఖను 6(ఆరు)గురికి మించకుండా స్వీకరిస్తారు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను శనివారంకూడా స్వీకరించి ఆదివారం రోజు దర్శనాలు కల్పిస్తారు. ఇప్పటివరకు శుక్ర, శనివారాల్లో దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. అయితే ఇకపై శనివారం కూడా ఏపి రాష్ట్రప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు దర్శనాలు ఇవ్వనున్నారు. తిరుమలలో ప్రస్తుతానికి ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అనంతరం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి ఈ మేరకు నిర్ణయంతీసుకున్నారు. ఈ మార్పులనుభక్తులు దృష్టిలో ఉంచుకుని టిటిడికి సహకరించాలని కోరింది.

రాష్ట్రంలో తీవ్రతరం కానున్న వడగాడ్పులు

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఎండలు మంటపుట్టిస్తున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి, ఎండ వేడి, తేమకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో 3 రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తీవ్రమై ఎండలతో పాటు వడగాలులు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఇంటిపట్టునే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

హస్తకళాకారులకు మార్కెట్ సౌకర్యానికి స్టాల్ ఇన్ మాల్

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి: గ్రామీణహస్తకళాకారులచే తయారు చేయబడిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే ఉద్దేశంతో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నాబార్డ్ జనరల్ మేనేజర్ డా. కెవిఎస్ ప్రసాద్ తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పివిపి మాల్‌లో నిర్వహించిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన అమ్మకాల ముగింపు కార్యక్రమానికి నాబార్డ్ జనరల్ మేనేజర్ డా. కెవిఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై స్టాల్స్ ద్వారా అమ్మకాలు నిర్వహించిన హస్తకళాకారులకు ప్రసంశాపత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూనాబార్డ్‌ద్వారాస్వయంసహాయక సంఘాల మహిళలు, యువతకు హస్తకళా ఉత్ప త్తులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కళా నెపుణ్యంతో తయారుచేసినఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలానేలక్ష్యంతోస్టాల్‌ఇన్ మాల్స్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్కాంలపై విచారణ జరుపుతాం

>> పేదల భూములను అక్రమించుకున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కడప జిల్లాల్లో జగన్ రెడ్డి బంధువుల భూ దందా..దాదాపు 400 ఎకరాలకు పైగా అక్రమణలు వైజాగ్‌లో జగన్ రెడ్డి అండతో రెచ్చిపోయిన విజయసాయిరెడ్డి.... పెద్ద ఎత్తున ప్రభుత్వ, ప్రయివేట్ భూముల ఆక్రమణ, మాచర్లలో ప్రజల, ప్రభుత్వ భూములను చెరపట్టి వెయ్యి కోట్ల రూపాయలు నొక్కిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అగ్రిగోల్డ్ భూములను కొట్టేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇలా ఎక్కడ భూమి కనపడ్డా అంగుళం వదలకుండా కబ్జా పెట్టిన జగన్ రెడ్డి వీరి అరాచకానికి భీతిల్లి వైఎస్సార్సీని ఎన్నికల్లో మట్టి కరిపించిన ప్రజలు ప్రజలనుకూలంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసామన్నారు. భూ సంబంధ సమస్యలన్నింటికి తగిన పరిష్కారం కబ్జాదారులను అరికట్టేందుకు భూ కబ్జా నిరోధక చట్టం అమలు చేసామని,ఆంధ్రప్రదేశ్ భూమి,పట్టాదార్ పాస్ బుక్స్ చట్టం, 1971 సవరణ బిల్లుకు శాసనమండలిలోనూ ఆమోదం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు,.భూ వివాదాలకు సంబంధించి అప్పిటేల్ అధారిటిగా డీఆర్వో స్థానంలో ఆర్డీవో ఈ బిల్లును గురువారమే శాసనసభలో సవరణ బిల్లుకు ఆమోదం సోమవారం శాసనమండలిలో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ గతంలోనూ అప్పిలేట్ అధారిటిగా ఆర్డీవోనే ఉండగా 2022లో చట్ట సవరణ చేసి డీఆర్వోను నియమించారు. అయితే డీఆర్వోలకు పనిభారం అధికంగా ఉండడంతో ఆలస్యమౌతున్న అప్పీళ్ల పరిష్కారం ఇప్పటి వరకు పెండింగ్ లో 4 వేలకు పైగా దరఖాస్తులు అప్పీళ్ల పరిష్కారానికి డీఆర్వోలకు ఆరు నెలల సమయం 3 నెలల కాలంలోనే అప్పీళ్లను పరిష్కరించనున్న ఆర్డీవోలు బౌగోళికంగా కూడా ప్రజలకు దగ్గరగా ఆర్డీవోలు ఉంటారన్నారు.

వేర్వేరు

>> లించి చర్యలు తీసుకుంటామన్నారు? ఉద్యోగులు ఎవ్వరిని కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయదని అనిత పేర్కొన్నారు. పరిపాలనలో భాగంగానే కొంత మంది పోలీసులను విఆర్‌లో ఉంచినట్లు చెప్పారు. అంతే కానీ వారిపై కక్ష సాధింపు కాదన్నారు. జూన్ 2024 నుంచి 199 మంది విఆర్‌లో ఉన్నట్లు తెలిపారు. పరిపాలన పరమైన కారణాలతో వేకెన్సీ రిజర్వ్ లోకి వెళ్లిన ఉద్యోగిపై విఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్‌లో ఉన్న వేతనం అంతా ఇస్తున్నట్లు అనిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వం పెద్దఎత్తున పోలీసులను విఆర్‌లో ఉంచింది. విఆర్‌లో ఉన్న పోలీసులకు జీతం ఇవ్వలేదు. పోలీసులను విఆర్‌లో ఉంచితే గతంలో 50శాతం జీతం ఇచ్చేవారు. కక్షపూరితంగా వైఎస్సార్సీ ప్రభుత్వం పోలీసులను విఆర్‌కు పంపింది. కొందరు పోలీసులకు గత ప్రభుత్వం 3 నుంచి 4 ఏళ్ల జీతాలు ఆపింది. ఉద్యోగిపై విఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్ వేతనం ఇస్తున్నాం. వీఆర్‌లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం అన్నారు.

నిబంధనలు ఉల్లంఘించి,, మాటతప్పి
ఆలయం ఎదుట నిరసన

స్వామీజీలు, బివైసి అధ్యక్షుడిని తిరుపతికి పంపిన పోలీసులు

తిరుమల ఆలయం ఎదుట ధర్నా చేస్తున్న స్వాములు

తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలని, పుణ్యక్షేత్రంలో న్యాయం,ధర్మం ఉండాలని, తిరుపతిలో హిందూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని హిందూసంఘాల స్వాములు, బివైసి అధ్యక్షుడు రామచంద్రయాదవ్ చేపట్టిన నిరసన కొండపై రసాభసగా మారింది. తిరుమలలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని, నిరసనలు తెలియజేయరాదని ముందుగానే తిరుమల పోలీసులు స్వాములు, బివైసి అధ్యక్షుడికి నోటీసులు ఇచ్చారు. ఆ మేరకు తామంతా శాంతియుతంగా తిరుమలకు వచ్చి ఆలయం ముందు పూజలు జరుపుకుని, ఆ తరువాత క్యూలైన్లోవెళ్లి దేవునికి తమ ఆవేదన విన్నవించి దర్శనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా తిరుమల పోలీసులు కూడా స్వాములు, బివైసి అధ్యక్షుడి పాదయాత్రకు అనుమతించి, వారికి తగిన భద్రత కల్పించారు. తిరుమలకు వచ్చిన పెద్దసంఖ్యలో స్వాములు, శ్రీనివాసానందసరస్వతిస్వామి, రామ చంద్రయాదవ్ ఆలయం ముందు నిరసనలు తెలియజేశారు. అంతటితో ఆగకుండా పాపప్రక్షాళన చేయమని, రాజకీయాలకు అంతంలేకుండాపోతోందని, వ్యాపారాలు చేస్తున్నారని, తదితర డిమాండ్లతో ఆలయంముందే రభసచేశారు. దీంతో తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయ శేఖర్, పోలీసులు, విజిలెన్స్‌సిబ్బంది సహకారంతో వారందరినీ అదుపులోకితీసుకుని బస్సుల్లో తిరుపతికి తరలించారు. అయితే స్వాములు,బివైసి రామచంద్రయాదవ్ ఇచ్చిన మాట తప్పడంతోనే ఇలా చేయాల్సి వచ్చిందని పవిత్రతకు భంగం కలిగిస్తే వారిని కట్టడిచేయాల్సి వచ్చిందని పోలీసులు వివరణ ఇచ్చారు. అందరినీ తిరుపతికి తరలించడంతో కొండపై పరిస్థితి శాంతించింది.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

>> లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. మాస్ కాపీయింగ్ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లూ చేశారు. తొలిసారి ఏడు పేపర్ల విధానంలో పరీక్షలు నిర్వహిస్తునాట్నరు.సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయనశాస్త్రాలు కలిపి ఒక పేపర్‌గా జీవశాస్త్రం మరో పేపర్‌గా ఎగ్జామ్ నిర్వహించనున్నారు ఈసారి రెగ్యులర్ విద్యార్థులతోపాటే సార్వత్రిక విద్యాపీఠం అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రశ్నపత్రం చదువుకునేందుకు అదనంగా 15 నిమిషాలు కేటాయించారు. క్యాలెండర్ ప్రకారం మార్చి 31న రంజాన్ పర్వదినంలో ఏమైనా మార్పులు చోటుచేసుకుంటే సాంఘిక శాస్త్రం పరీక్షలో మార్పు చేయనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు, తల్లిదండ్రుల రాకతో సందడి వాతావరణం నెలకొంది.ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయని పాఠశాల విద్య సంచాలకులు విజయ్ రామరాజు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,27,277 మంది విద్యార్థులకు గానూ 6,16,451 మంది విద్యార్థులు హాజరు కాగా, 10,826 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. 3,450 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా 1545 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో ఇద్దరు విద్యార్థులు కాపియింగ్ కు పాల్పడ్డారని, ఆ ఇద్దరిని డిబార్ చేసినట్లు పాఠశాల విద్య సంచాలకులు విజయ్ రామరాజు తెలిపారు.

వారం - వర్జ్యం

తేది : 18-03-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.10.10
స్వాతి సా.5.51
వర్జ్యం రా.12.08-1.56
దు.ఉ.8.47-9.35
2) రా.11,16-12.04
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - మ.3.00-4.30

వార్తాఫలం

మేషం : వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

వృషభం: కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునం: ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

కర్కాటకం : డబ్బు కోసం ఇబ్బందులు ఎదురైన సకాలంలో అందుతాయి. రుణ వత్తుడులు ఎదురై చికాకులు పెడతాయి.

సింహం: కుటుంబసమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

కన్య : సన్నిహితుల నుంచి ఆర్థిక లాభం పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

తుల : రుణాలు తీరి ఊరట చెందుతారు. మాటల చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకుంటారు. వస్తులాభం.

వృశ్చికంఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. రుణవత్తిడులు తొలగుతాయి. ఆకస్మిక ధనలాభం.

ధనుస్సు: వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలు సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

మకరం: దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

కుంభం: బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

మీనం : మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. మానసిక అశాంతి ఏర్పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు

>> ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు పచ్చజెండా, పలు సంస్థలకు భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది

వైఎస్ఆర్ తాడిగడప పురపాలిక పేరును తాడిగడపగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సిఎం కార్యాలయంలో ముగ్గురు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు ఆమోదం తెలిపింది.వైఎస్సార్ తాడిగడప పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్చుతూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎపి టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ రెగ్యులేషన్ యాక్ట్ 2025 బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఆర్‌డిఎ ఆధారిటీలో అమోదించిన 37,702 కోట్ల టెండర్లకు గానూ పనులు చేపట్టేందుకు కేబినెట్ అమోదం తెలిపింది. కేబినెట్ అమోదంతో టెండర్లు దక్కించుకున్న సంస్థలకు సిఆర్‌డిఎ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లను ప్రభుత్వం జారీ చేసింది.

ప్రస్తుతం సిఆర్‌డిఎ చేపట్టనున్న రూ.22,607 కోట్ల విలువైన 22 పనులకు సంబంధించి కేబినెట్ ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15081 కోట్ల విలువైన 37 పనులకు మంత్రిమండలి అనుమతించింది. 4వ ఎస్ఐపీబీ మీటింగ్ అమోదం తెలిపిన అంశాలపై కేబినెట్లో చర్చ అనంతరం వాటికి అమోదం తెలిపింది.. 10 సంస్థల ద్వారా వచ్చే రూ. 1,21,659 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ నెల్లూరు జిల్లా నాయుడుపేట రూ.1,742 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది..దాల్మియా సిమెంట్ సంస్థ కడప జిల్లాలో రూ.2,883 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లులూ గ్లోబల్ ఇంటర్నేషనల్ సంస్థ విశాఖపట్నం నగరంలో రూ. 1,500 కోట్ల పెట్టుబడులతో ఇంటర్నేషనల్ కన్వెషన్ సెంటర్ ఏర్పాటుకు అమోదించింది.సత్యవీడు రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీలో, రూ. 25,000 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.58,469 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1,175 కోట్లు పెట్టుబడులకు అమోదం తెలపనుంది. ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమ్రిత్ లిమిటెడ్ కంపెనీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.22,000 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. అన్నమయ్య, కడప జిల్లాల్లో రూ.8,240 కోట్లు పెట్టుబడులకు కేబినెట్ అమోదం తెలపనుంది. మేఫెయిర్ బీచ్ రిసార్ట్స్, కన్వెన్షన్ సంస్థ రూ. 400 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. ఒబేరేయ్ విలాస్ రిసార్ట్ రూ. 250 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈ పెట్టుబడుల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నెల రోజుల్లో రాష్ట్రంలో ఐదు చోట్ల 5 రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా మంత్రి మండలి నిర్ణయం తీసు

18-03Pg3exHMNWJQEKR.qxd:18-03Pg3exHMNWJQEKR.qxd 18/03/25 10:54 PM Page 1

పట్టాదార్ పాస్‌బుక్స్ చట్టం.. 1971 సవరణ బిల్లులకు శాసనమండలిలోనూ ఆమోదం

సచివాలయం,మార్చి 17,ప్రభాతవార్త : పట్టాదారు పాస్‌బుక్‌చట్టం 1971సవరణ బిల్లుకు సోమవారం శాసనమండలి ఆమోదం తెలిపారు. శాసనమండలి చైర్మన్ కె.మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బిల్లులను ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇకభూ వివాదాలకు సంబం ధించి అప్పిలేట్ అధార్టి గా డిఆర్వో స్థానంలో ఆర్డివో..గురువారమే శాసనసభలో సవరణ బిల్లుకు ఆమోదం.సోమవారం శాసనమండలిలో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి ఆనగాని సత్యప్రసాద్ గతంలోనూ అప్పిలేట్ అధార్టిగా ఆర్డీవోనే ఉండగా 2022లోచట్టసవరణ చేసి డిఆర్ ్వను నియమించారు.అయితే డిఆర్వోలకు పనిభారం అధికంగా ఉండడంతో ఆలస్యమవుతున్న అప్పీళ్ళ పరిష్కారం.ఇప్పటిరకు పెండింగ్‌లో 4వేలకు పైగా ధరఖాస్తులు,అప్పీళ్ళ పరిష్కారానికి డిఆర్వోలకు ఆరు నెలల సమయం, 3నెలల కాలంలోనే అప్పీళ్ళను పరిష్కరించనున్న ఆర్డీవోలు.బౌగోళికంగా కూడా ప్రజలకు దగ్గరగా ఉండనున్న ఆర్డీఓలు.డిఆర్ ్వల కన్నా ఆర్డీవోల వద్దకు తక్కువ సంఖ్యలోరానున్న ధరఖాస్తులు.రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.

స్మైల్‌గా ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ మాడ్యూల్ రూపకల్పన



చిన్న రాకెట్ల ప్రయోగంలో వాడే స్మైల్

శ్రీహరికోట (తడ), మార్చి 17 ప్రభాతవార్త భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చిన్న రాకెట్ల తయారీని ఇటీవల వేగవంతం చేస్తోంది. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పేరుతో ఈ బుల్లి రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించి విజయం సాధించి ఉన్నారు. ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌లోని ఎగువ దశ విటిఎం కీలకమైనది. ఈ నాలుగవ దశను గతంలో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం తర్వాత పోయం ప్లాట్‌ఫారంలా ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా విటిఎంను ఉపయోగించుకుంటారు.

తిరుపతి ఐఐటిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ డెమో డే

కేంద్ర కార్యదర్శి అభయ్ కరెండేకర్ పరిశీలన

సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డియస్‌టి) ప్రారంభించిన డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, కరాండికర్

శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త తిరుపతి ఐఐటిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ హాబ్‌ను సోమవారం కేంద్ర కార్యదర్శి అభయ్ కరెండేకర్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ఏక్తా కపూర్,జాయింట్ కార్యదర్శి ధనలక్ష్మీ, చైర్మెన్ శ్రీకాంతశాస్త్రిలు పరిశీలించారు. సోమవారం ఈ బృందం తిరుపతి ఐఐటికి రాగా వారికి ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్. సత్యనారాయణ వారి బృందం స్వాగతం పలికారు.ఈ పరిశీలనల్లో వక్తలు మాట్లాడుతూ తిరుపతి ఐఐటి నిర్వహణ చక్కగా ఉందంటూ ప్రసంసించారు. టిత్ సిఇఒ మేజర్ జనరల్ ఎం.రాజేంద్రన్(ఆర్) జిఎన్ ఎస్ ఎస్ టెక్నాలజీలు,రిమోట్ సెన్సింగ్ మరియు ప్రెసిషన్ అగ్రకల్చరల్ వంటి రంగాలలో హాబ్ ద్వారా నిదులు సమకూర్చబడిన ప్రాజెక్టులపై దృష్టి సారించి అనువాద పరిశోధన,సాంకేతిక అభివృద్ధిలోపురోగతిని విద్యార్థులు ప్రదర్శించటం అద్భుతం అన్నారు. టిత్ ఐఐటి తిరుపతి 29 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందన్నారు. వీటిలో ఆర్ఎఫ్ ప్రంట్-ఎండ్ జిఎన్ఎస్ఎస్, హైపర్స్ట్రెక్టల్ కెమెరాలు, పోర్టబుల్ అటామిక్ క్లాక్స్,కాంటం నావిగేషన్, మైక్రోవేవ్ స్పెంట్రోనిక్స్ లైడర్ పోటోనిక్స్ అండర్ వాటర్ నావిగేషన్ వంటి అభివృద్ధి పనులున్నాయని వివరించారు. తిరుపతికన్వార్మల్ జిఎన్ఎస్ఎస్ యాంటేనాలు విజన్ పార్కు వంటి అంతర్గత ప్రాజెక్టుల ద్వారా ఆర్అండ్‌బి చొరవలను చేపడుతోందన్నారు. ఇవి ఏరోస్పేస్ నుంచి పర్యా వరణ పర్యవేక్షణ వరకు పరిశ్రమలపై హాబ్ ప్రభావాన్ని చూపుతాయని వివరించారు. విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య ఆవిష్కరణ సహకారాన్ని పెంపొందించటంలో తిరుపతి ఐఐటి నిబద్ధతను ఈ కార్యక్రమాలు నొక్కి చెప్పారు. ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాస్తవ్ అనేక కొత్త వెంచర్లను ప్రారంభించటాన్ని సమన్వయం చేసారన్నారు.వాటిలో ముఖ్యమైనవి జిడిఐ పెడరేటెడ్ నోడ్ టిత్,ఆఎన్ఆర్ఐ ద్వారా ఎసెంటర్ ఆఫ్ కాంపిటేషన్స్, సప్రాన్ ద్వారా టి, బెంగుళూరులోని ఐఐఎస్‌సి మద్దతుతో టిత్‌లోని లైడర్ పోటోనిక్స్ లోబోరేటరి అని వివరించారు. నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022 కింత సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డియస్‌టి) ప్రారంభించిన అపరేషన్ ద్రోణగిరి,ఐదు రాష్ట్రాల్లో వ్యవసాయం, రవాణా మరియు మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం జీవనోపాధిని మార్చే మార్గదర్శక చొరవ అన్నారు. జిడిపిడిసి డియస్‌టి యొక్క జియోస్పేషియల్ ఇన్నోవేషన్ సెల్ నేతృత్వంలో తిరుపతి ఐఐటి టెక్నాలజీ ఇన్నోవేషన్ హాబ్ నోడల్ జిఐఏగా ఉన్న ప్రాజెక్టు జియోస్పేషియల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి 25 అగ్ర స్టార్టప్‌లను గుర్తించిందన్నారు.

జిడిపిడిసి చైర్మెన్ శ్రీకాంత్ శాస్త్రి మాట్లాడుతూ 800+ అప్లికేషన్ నుంచి ఎంపిక కాబడిన ఈ స్టార్టప్‌లు 24 వారాల యాక్సిలరేషన్ ప్రోగ్రాంలకు లోనవుతా యన్నారు. డెమొ డేలో ముగుస్తాయన్నారు.

అక్కడ అవి తమ పరిష్కారాలను ప్రదర్శిస్తాయన్నారు. ఆపరేషన్ ద్రోణగిరి జిస్పేషియల్ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థ సమాజానికి స్పష్టమైన ప్రయోజనాలుగా అనువదించబడతాయని వివరించారు. దేశవ్యాప్తంగా విస్తరించగల సామర్థ్యంతో జిల్లా స్థాయి అమలు కోస బహుళ-భాగస్వామ్యం ప్రవేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో చట్రాన్ని అందిస్తుందని శాస్త్రి తెలిపారు.

ఎమ్మెల్సీ ధ్రువీకరణ పత్రాన్ని స్వీకరించిన సోము వీర్రాజు

ఎమ్మెల్సీగా ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న సోము వీర్రాజు

విజయవాడ, మార్చి17,ప్రభాత వార్తప్రతినిధి: ఎమ్మెల్సీ గా గెలుపొందిన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి వనితారాణి వద్ద నుండి సోము వీర్రాజు సోమవారం స్వీకరించారు. ఇటీవల ఎంఎల్ఎ కోటా నుంచి జరిగిన ఎంఎల్‌సీల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సోము వీర్రాజు ఏకగ్రీవంగా గెలుపొందారు., ఆయన నేడు బిజెపి శాసన సభా పక్ష నేత పెన్మత్స విష్ణు కుమార్ రాజు, బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణంలో మండలి ఎన్నికలకు సంబంధించిన కార్యాలయానికి వెళ్ళారు, ఆయనకు ఎన్నికల అధికారి వనితారాణి ఎంఎల్‌సీ ధృవీకరణ పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.గతంలోను సోము వీర్రాజు శాసనమండలి సభ్యునిగా పనిచేసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ఎంఎల్‌సీ అభ్యర్థిత్వానికి అవకాశం కల్పించిన బిజెపి అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరమందిస్తానన్నారు.

ఈశాన్యంలో రైలు మార్గం పనులు

తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల రద్దు

గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త ఈశాన్య రైల్వే జోన్ గోరఖ్‌పూర్ జంక్షన్,గోరఖ్‌పూర్ కంటోన్మెంట్‌ల మద్య జరుగుతున్న 3.5కి.మీల ట్రిప్లింగ్ రైలుమార్గం పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా నైరుతి,ఈశాన్య రాష్ట్రాల మద్య తిరిగే పలు రైలు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 15023 ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 22,29వ తేదీల్లోను, యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 15024ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 24,మే 1వ తేదీల్లో రద్దుచేశారు. అలాగే గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22533ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 28న యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 22534ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 30న, గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్12591 ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 26న,యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 12592ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 28న రద్దు చేశారు.

ఆర్‌డిఓ కార్యాలయం మార్పునకు పరిశీలన

శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం మార్పుకు విస్తృతస్థాయిలో ఎ ్ రి శీ ల స ్ ల ు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాలకు కేంద్రమైన శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో పలు చోట్లను పరిశీలిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటుకు పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుకు సంబంధించి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సంయుక్త పరిశీలన జరిపారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించమని సూచించారు. ఈమేరకు తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ అధికారి మదనగోపాల్‌లు పరిశీలించారు. అయితే ఏడాది లో 20 రోజుల పాటు ఈ ప్రాంతం వర్షపు నీటిలో తేలియాడుతుంటుందని నివేదికలిచ్చారు. దాంతో సందిగ్ధంలో పడ్డారు.లేదంటే ఉగాదికి ఇక్కడకు ఆర్‌డిఓ కార్యాలయాన్ని మార్చే వారు.రెవెన్యూ కార్యాలయాల దుస్థితిని గురించి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి శాసనసభలో ప్రసంగించారు. రెవెన్యూ కార్యాలయాల దుస్థితిని వివరించారు.ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దాంతో ఇక్కడి రెవెన్యూ కార్యాలయాలకుమహర్దశ కల్గుతుందని భావిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే కొత్త భవనం నిర్మాణానికి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి యోచిస్తున్నట్లు తెలిసింది.ప్రస్తుతం సుమారు 3 సంవత్సరాలుగా ఆర్‌డిఓ కార్యాలయం మార్కెటింగ్ కమిటి ఆవరణలో ఆ భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇక్కడ కనీసం కూర్చొటానాకి కనీసం వసతుల్లేదు. ప్రస్తుతం ప్రభుత్వం సొమ్ములు మంజూరు చేస్తే శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఉన్న బిసి హాస్టల్ స్థలంలో లేదా అవకాశం ఉన్న స్థలాలను పరిశీలిస్తున్నారు. స్కిట్ ఆవరణలో ఏర్పాటుకు పరిశీలిస్తున్నారు. అయితే ఈ విద్యాసంవత్సరం స్కిట్ ప్రారంభించనున్న దృష్ట్యా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. అలాగే తొట్టంబేడు ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో పరిశీలిస్తున్నారు. ఇక తుడా భవనాలున్న ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఆర్‌డిఓ కార్యాలయాలను మంజూరు చేసిన వైకాపా పాలనలో భవనాలు,మౌళిక సదుపాయాల గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెవెన్యూ కార్యాలయాలకు మెరుగులు దిద్దుకోవటానికి ప్రయత్నిస్తున్నారు.శ్రీకాళహస్తిలో ఆర్‌డిఓ కార్యాలయాన్ని 2022 ఏప్రిల్ 4న భారీ ఎత్తున ప్రారంభించారు. అప్పటి నుంచి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణలో తలదాచుకుంటున్నారు.

ఇరవయ్యేళ్ల తర్వాత.. మళ్లీ కుటుంబం చెంతకు!

బానిస జీవితం నుంచి విముక్తి!

పార్వతీపురం (మన్యం జిల్లా) మార్చి 17 ప్రభాతవార్త సినిమాల్లో చూపించే సన్నివేశాలు, సంఘటనలు అప్పుడప్పుడూ నిజ జీవితంలో కూడా జరుగుతుంటాయి. అచ్చం అలాంటి సంఘటనే పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగింది. ఇరవయ్యేళ్ళు అయిన వాళ్ళందరికీ దూరంగా, బానిసగా బతికిన వ్యక్తి ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కొండగొర్రి చుక్కా అలియాస్ కోనేరు అప్పారావు అనే వ్యక్తి ఇరవయ్యేళ్ళ క్రితం రైల్లో ప్రయాణం చేస్తూ టీ తాగేందుకు రైల్వేస్టేషన్‌లో దిగాడు..టీ తాగే లోపు రైలు కదిలిపోవడం, అప్పారావు స్టేషన్‌లోనే ఉండిపోవడం యాధృచ్ఛికంగా జరిగిపోయాయి. అంతే... ఇక అప్పటి నుంచి అతడి ప్రస్థానం తమిళనాడులోని అన్నాదొరైలోనే సాగిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అప్పారావు అన్నాదొరైలోనే గొర్రెల కాపరిగా కట్టు బానిసగా పనిచేశాడు...అయితే ఇన్నేళ్ళ తర్వాత యాధృచ్ఛికంగా విచిత్రం జరిగింది. ఏపీకి చెందిన అప్పారావు అన్నాదొరైలో గొర్రెల కాపరిగా పనిచేస్తున్నట్లు తమిళనాడు కార్మిక శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 31న నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. ఇది పలు సమాచార మాధ్యమాల్లోనూ ప్రచురితమైంది..

తద్వారా విషయం తెలుసుకున్న చుక్క అప్పారావు కుటుంబ సభ్యులు మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను మార్చి 11న కలిశారు. విషయమంతా ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన వ్యక్తి అప్పారావు తప్పిపోయాడని, ఇరవయ్యేళ్ళుగా కుటుంబానికి దూరమయ్యాడని తమిళనాడు అధికారులకు వివరించారు.తమిళనాడులోని శివగంగై జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి అప్పారావును స్వరాష్ట్రం పంపించే ఏర్పాట్లు చెయ్యాలని కోరారు. అంతేకాదు... అధికారికంగా అన్నీ నిర్ధారణ అయ్యాక అప్పారావు కుమార్తె దొంబుదొర సాయమ్మ, అల్లుడు చందుతో పాటు పార్వతీపురం నుంచి ఉప తహశిల్దార్ కిరీటిని, కార్మిక శాఖ సహాయ అధికారి సీహెచ్ వెంకటేశ్వరరావును ప్రత్యేక వాహనంలో తమిళనాడు పంపించారు. అక్కడ అధికారిక లాంఛనాలన్నీ పూర్తయిన అనంతరం ఎట్టకేలకు అప్పారావు ఇరవయ్యేళ్ళ తర్వాత స్వరాష్ట్రంలో అడుగు పెట్టడంతో పాటు కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు.కానీ తన భర్త అప్పారావు తప్పిపోవడం, కనిపించకపోవడంతో ఆయన భార్య ఆవేదనతో మృతి చెందారు. ప్రస్తుతం ఆయన కుమార్తె, అల్లుడు పార్వతీపురం మండలం దోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న అప్పారావుకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత ఆహ్వానం పలికారు. తమిళనాడు ప్రభుత్వం బాండెడ్ లేబర్ చట్టం కింద వసూలు చేసిన రెండు లక్షల చెక్కును, ముప్పయి వేల రూపాయల నగదును కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అందరి సమక్షంలో చుక్క అప్పారావుకు అందచేశారు.

గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అక్రమార్కులపై చర్యలు తీసుకున్నాం : డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల తెలిపారు. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్ మూడు అంశాలతో ఈ అవినీతి నియంత్రణ చేస్తున్నాం. గతంలో జరిగిన అవినీతి సొమ్ములో రూ. 71 కోట్లు రికవరీ చేశాం. ఎక్కువ ఆధారాలు దొరక్కపోవటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఉపాధి హామీ వేతనాల సవరణ అంశం కేంద్రం పరిధిలోని అంశం. కూలీలకు వేతనాల పెంపు కేంద్రం పరిధిలోనే ఉంది. రాష్ట్రంలోని 55 మండలాల్లో 150 రోజుల పాటు పనిదినాలు కల్పిస్తున్నాం.ఖి పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి ఏపీ శాసనసభలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

సిఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత అండగా ఉండాలి : ముంబైనటి కాదంబరి జత్వాని

విజయవాడ, మార్చి 17,ప్రభాతవార్తప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత తనకు అండగా నిలవాలని,తనను లైంగికంగా వేధించి,.అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ముంబైనటి కాదంబరి జత్వానీకి డిమాండ్ చేసారు.కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. "నేను, నా కుటుంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం. నా కుటుంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాన్ను అని అన్నారు. ఇంత వరకు ఫారెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఫిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. గత లో నటి జత్వానీ చిత్రహింసలకు గురైనట్లు ఆరోపణలున్నాయ.

తిరుమల సమాచారం

ముంతాజ్‌హోటల్ నిర్మాణాలు ఆపేయండి

- అనుమతులు రద్దుచేయాలి - అలిపిరిలో హిందూసంఘాల స్వామిజీలు,బిసివై పార్టీ నిరసన

తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి: పుణ్యక్షేత్రం ధార్మికనగరం తిరుపతిలో ఒబేరాయ్ గ్రూప్ ముంతాజ్‌హోటల్ నిర్మాణాలు ఆపేయాలని, ఆ హోటల్‌కు ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని హిందూ సంఘాల స్వామీజీలు, శ్రీనివాసానందసరస్వతిస్వామి, బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. హోటల్‌కు ఇచ్చిన భూ కేటాయింపులు రద్దుచేయాలని, ఇప్పటివరకు నిర్మించిన హోటల్ నిర్మాణాలను కూల్చివేయాలని నిరసన వ్యక్తం చేశారు. తిరుపతినగరానికి సమీపంలోని పేరూరు వద్ద 20 ఎకరాలను 60ఏళ్ళపాటు లీజుకు ఇస్తూ 2022లో ప్రభుత్వంజివో జారీచేసింది. ఆ మేరకు నిర్మాణాలు చేయరాదని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. దీన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం అలిపిరి వద్ద స్వామీజీలు,. బిసివై పార్టీ నేతలు పెద్దసంఖ్యలో దీక్ష ప్రారంభించి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా పుణ్యక్షేత్రం తిరుమలలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు, రాజకీయ వివాదాలకు తావులేదని, ఎలాంటి నిరసనలు చేయకూడదని తిరుమల పోలీసులు స్వామీజీలకు నోటీసులుఇచ్చారు. అయితే హోటల్‌ను రద్దుచేయాలని ఆలయంముందు నిరసన తెలిపితే ఏంటని స్వాములు మండిపడ్డారు. వీరిని అలిపిరిలోనే పోలీసులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారు.

రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- తిరుమలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను పార్టీల కతీతంగా బాగుచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం నష్టపోయిన విధానం ప్రజలకు తెలుసునని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నష్టపోయిన రాష్ట్రాన్ని, ప్రజలకు కాపాడాల్సిన బాధ్యత దేవదేవుడు వేంకటేశ్వరస్వామి పై ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 14వేల పంచాయతీలు ఉన్నాయని, గత ఐదు సంవత్సరాల్లో తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని సంతోషంగా ఎక్కడ జరుపుకోలేదన్నారు. పార్టీలకతీతంగా ఈనెల 30వతేదీ విశ్వావసునామసంవత్సరం ఉగాది పండుగతోబాటు పంచాంగశ్రవణం చేయండని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన, గడచిన ఐదేళ్ళలో రాష్ట్రప్రజలు ఏం కోల్పోయారనేది తెలుసుకున్నారన్నారు. ఇప్పుడు పార్టీలకతీతంగా రాష్ట్రాన్ని బాగుచేయాల్సి ఉందన్నారు. అమరావతిలోనేకాదు....శ్రీనివాస కల్యాణాలు ఎక్కడైనా బాగా జరుపుతారని స్పీకర్ అభినందించారు. శాసనసభ స్పీకర్ హోదాలో వచ్చిన ఆయన సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని, భక్తులకు కూడా సౌకర్యాలు, దర్శనం విధానం చక్కగా అమలుచేస్తున్నారన్నారు.

జూన్‌నెల దర్శనాలు నేడు ఆన్‌లైన్‌లో విడుదల

-21న ఆర్జితసేవా టిక్కెట్లు - జ్యేష్టాభిషేకం సేవా టిక్కెట్లు విడుదల

తిరుమల, మార్చి 17ప్రభాతవార్త ప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు... ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జూన్ నెలకు సంబంధించి ఆర్జితసేవలు,ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జూన్‌నెలలో 19వతేదీ నుండి 21వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సేవా టిక్కెట్లుకూడా ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు భక్తులకు టిక్కెట్లను అందుబాటులో ఉంచనున్నారు. ఒక ప్రతిమూడునెలల ముందుగానే స్వామివారి దర్శన సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. రానున్న జూన్‌నెలకు సంబంధించి ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో నేడు మంగళవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ 10గంటల వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ

వార్త

మన ఆలోచనలు నాణ్యమైనవైతే మన మానసిక ఆరోగ్యం చక్కగా ఉంటుంది.

-షేక్స్పియర్

వేసవి ప్రతాపం

యేడాదంలో పలు చోట్ల సగటు పగటి ఉష్ణోగ్రతలు చూస్తే తట్టుకోలేని విధంగా ఉండి భగభగలు మొదలయ్యాయి. తెల్లవారుఝాము నుంచే వేడి గాలులు విపరీతంగా వీస్తున్నాయి. జనం ఉక్కపోతకు ఇబ్బందిపడుతున్నారు. దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ వేసవి తీవ్రత హెచ్చుగానే ఉంది. అన్ని నగరాల్లోనూ రోడ్లు నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ముందుగా వచ్చిన ఎండలు. ఆదివారం నుంచి ఎండల తీవ్రత పెరిగింది. చాలా ప్రాంతాల్లో 42 డిగ్రీల సెలియస్ కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. కాలం కాని కాలం అని కాదుగాని గత యేడాది ఇదే నెలలో ఉష్ణోగ్రతలు ఏస్థాయిలో ఉన్నాయో పోల్చిచూసుకుంటే ఈసారి గ్రీష్మతాపముందే ప్రవేశించింది. నిద్ర లేచే సరికే ఉష్ణతాపం శరీరాన్ని తాకుతోంది. ఉదయం 8 గంటలు దాటితే బయటకు వెళ్లే ఛాన్స్ కనపడటం లేదు. మానవాళికి ఈ యేడాది ఎండాకాలం తిప్పలేతిప్పలు. మూగజీవాలు సైతం ఎండలకు బెదురుతున్నాయి. దోమల నుండి కాపాడడానికో, శీతాకాలం చలి నుండో కాపాడటానికో పశువులపై పెద్దపెద్ద దుప్పట్లు కప్పడాన్ని గ్రామ సీమల్లో గమనిస్తుంటాము. కాని ఎండ ధాటి నుంచి కాపాడడానికి మూగజీవులకు ప్రత్యామ్నాయం లేదు. సేద తీరేందుకు పశువులు చెట్ల చెంతన చేరుతున్నా వాటికి తగిన ఊరట లేక విలవిల్లాడుతున్నాయి. ఉదయాన్నే మేతకు వెళ్లిన ఆ మందల్ని గమనిస్తే గత మూడు రోజులుగా ఎండలకు ఉపశమనం దక్కక వగరుస్తూ ఇంటి దారిపడుతున్నాయి. ఎండల తీవ్రత గురించి వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తాజా హెచ్చరికలను అందచేస్తూనే ఉంది. కానీ రోహిణీకార్తె ఇప్పుడప్పుడే కాదుగా, అనే ధోరణిలో జనం రోడ్డు మీదకు వచ్చేస్తున్నారు. దాంతో చాలామంది ఉడుకు జ్వరాలతో బాధపడుతున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 49 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రత పెరిగిపోయింది. కొన్ని జిల్లాల్లో వడగాలులు వీచుతున్నాయని సమాచారం. హైదరాబాద్‌లో అటు ఆంధ్రప్రదేశ్‌లో వీస్తున్న వడగాలుల పట్ల జనం ఆందోళన పడుతున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు తెలంగాణలో ఓ మాదిరి వానలు పడతాయని భవిష్యత్ వర్షచిత్రాన్ని వాతావరణశాఖ పేర్కొంది. అయినా ఈ లోగా వచ్చే వడగాలులను తట్టుకోవడమెలా? అనే ఆలోచనలో జనం ఇంటిబయటకు రాకుండా ఇంట్లోనే కాలక్షేపం చేస్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే పరిస్థితి వలన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిప్పులకొలిమి వాతావరణ కన్పిస్తోంది. రానున్న మూడు రోజుల్లో ఎండల తీవ్రత, వడగాల్పుల సంకేతాలు జనాన్ని బిక్కుబిక్కుమనే పరిస్థితిలోకి నెట్టి వేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజానీకం అనారోగ్యాన్ని ఆహ్వానించకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 1901 తర్వాత అత్యంత వేడిమిగల మాసంగా ఈ యేడాది ఫిబ్రవరి నెలను గుర్తించారు. ఇలాంటి కారణాలతో ఆయారాష్ట్రాలలో ఎండల తీవ్రతకు ఎండిపోయిన పంటల వివరాలను వ్యవసాయశాఖ రూపొందిస్తున్నా వాటివలన ఎలాంటి పరిహారమూ దక్కే పరిస్థితి ఉండదు. శివరాత్రి వచ్చిందనగానే శీతాకాలం వెళ్లి ఎండాకాలం వచ్చిందనే సంకేతాలు చెప్పుకుంటాము. అయితే ముందస్తు వేసవిలో భూగర్భజలాలు ఎండిపోయాయి. మార్చిలోనే వేసవి ప్రతాపం చూపెడుతుండడంతో కీలక దశలో ఉన్న పలు పంటలు మీద ప్రభావం పడింది. బావులు, బోర్లు, చెరువులు ఎండిపోయాయి. యాసంగి పంటలపై వేసవి ప్రతాపంవల్ల దిగుబడులు తగ్గుతాయని రైతాంగంలో ఆందోళన బయలుదేరింది. తెలంగాణలో దాదాపు 30లక్షల బోర్లు ఎండిపోయాయని అంచనా. ఆదిలాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 40.8 డిగ్రీల సెల్సియస్ మేరకు నమోదైంది. హైదరాబాద్‌లో గాలిలో తేమ 24శాతానికి పడిపోయింది. దాంతో జనం ఉక్కుపోతకు గురయ్యారు. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతాయనే అంచనాతో ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలాకేంద్రాల్లో ఆది,సోమ వారాల్లో 42డిగ్రీల ఉష్ణోగ్రతను దాటి నమోదయింది. అనకాపల్లి జిల్లా నాతవరంలో ఆదివారం అత్యధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతకు చేరుకోగా, రాష్ట్రంలోని 20 మండలాల్లో ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో తీవ్ర వడగాల్పులు వీచాయి. అంటే సాధారణ స్థాయి కన్నా 2,3డిగ్రీలు ఎక్కువే. ఎల్‌నినో పరిస్థితుల రీత్యా సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో భవిష్యత్ రోజుల్లో ఎండ, వడగాల్పులు తీవ్రత వేధిస్తుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎల్‌నినో కారణంగా గత యేడాదికన్నా ఈ యేడాది వేసవికాలం 'వేడిమి' కాలంగా మారుతుంది. వర్షపాతం బాగాతగ్గి వేసవి ఉష్ణోగ్రతలను పెంచుతుంది. దక్షిణ భారతదేశంలో వర్షాలు బాగా తగ్గిపంటలు, నీటి వనరుల మీదప్రభావం చూపిస్తుంది. తీవ్ర వేసవి ప్రభావంవలన పిల్లలు వృద్ధులు ఇంట్లోంచి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్తరభారత దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటికి తిరగవద్దని, నీళ్లు అధికంగా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. మార్చి20 వరకు ఉత్తర తెలంగాణలో వడగాల్పుల స్థాయి తీవ్రత హెచ్చుగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఆయా ప్రాంతాలలో మధ్యాహ్నం 11గంటల నుంచి 3.30వరకు బహిరంగ ప్రదేశాల్లో జనసంచారంకూడదని సూచిస్తోంది. మార్చి 21నాటికి అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత వచ్చే వడగాలులను తట్టుకునేందుకు వీలుగా ప్రజలు సిద్ధం కావాల్సిన అవసరముంది.

పుస్తకాలు అనే దీపాల వెలుగులోనే మనో మాలిన్యం అనే చీకటి తొలగిపోతుంది.

అంబేద్కర్

ప్రతి వ్యక్తి తన కోర్కెలు, అనుభూతులు నిష్పత్తినిబట్టి బీదవారుగాని, ధనవంతులుగాని అవుతారు.

జాన్సన్

ప్రజావాక్కు

దుర్భాషలాడటం మానుకోవాలి

గతఆంధ్రప్రదేశ్‌వై.ఎస్.ఆర్.సి.పి.ప్రభుత్వంలోని కొందరు మంత్రులు, లెజిస్లేటర్లు అసెంబ్లీలోనూ, బయట ప్రతిపక్ష నాయకులను దుర్భాషలతోఅమితంగా దూషించడం టీవీల్లో చూసాం.పేపర్లలో చదివాం.ఇప్పుడు అవే అవమానకరమైన మాటలు తెలంగాణాలోనూ వినిపిస్తున్నాయి. కె.సి.ఆర్. రేవంత్‌రెడ్డి అనరాని మాటలు అన్నారని, దానికి అదేస్వరంతో అటువంటి భాషతోనేబదులిచ్చారని వార్తలు వచ్చాయి. అన్ పార్లమెంటరీ పదాల లిస్టును తయారు చేసి వాటిని ఎట్టి పరిస్తుతులలోనూ చట్ట సభలలోనూ, బయట మాట్లాడకూడని ఓ నిర్ణయం తీసుకుంది. ఎవరికి గుర్తుంది? గుర్తున్నా అసభ్యపు మాటలు మాట్లాడకుండా ఉంటున్నారా? సభ్యసమాజం మాత్రంసిగ్గుతో తలదించుకుంటోంది. దుర్భాషలాడటం మానుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

బెలూచిస్థాన్‌పై పాకిస్థాన్ కన్ను

పాకిస్థాన్ ఆర్మీ పైన బెలూచి లిబరేషన్ ఆర్మీ చేసే పోరాటం, అసమానతలు అభివృద్ధికి దూరంగా ఉంచడం వల్ల పుట్టిన ఉద్యమంగా అర్థం చేసుకోవాలి. విలువైన అపురూపమైన ఖనిజ సంపదకు నిలయం అయిన ఈ బెలూచిస్తాన్ ప్రాంతం పైనపాకిస్థాన్ ప్రభుత్వం కావాలనే అభివృద్ధికి దూరంగా ఉంచి అక్కడివిలువైన సంపదను మాత్రం వాడుకుంటూఉంది. ఇది అక్కడి ప్రజలలో కోపానికికారణమైంది. మనం ఇదేతరహా విధానాన్ని ప్రపంచంలోని చాలా ఉద్యమాల్లో చూడొచ్చు. సమాన అభివృద్ధితోనే సమగ్ర అబివృద్ధి సాధ్యం అనే నానుడిని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

ఎయిర్‌పోర్టుకు కోమరంభీమ్ నామకరణం

ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లావాసుల ఆకాంక్షల మేరకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో విమానాశ్రయం నిర్మించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం హర్షించదగ్గ విషయం. దీనివలన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుంది.దేశ,అంతర్జాతీయ నాయకులపేర్లతో ఎయిర్ పోర్టులు నిర్మించడం జరుగుతుంది. కావున ఆదిలాబాద్‌లో నిర్మించే ఎయిర్ పోర్ట్‌కు గిరిజన యోధుడు కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్ గా నామకరణం చేయాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

సెకి విద్యుత్ కొనుగోలు ఒప్పందం!

రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం 2021వ సంవత్సరంలో సెకి సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై తెలుగుదేశం పార్టీ పిల్లిమొగ్గలు వేస్తున్న వైనం విస్తుగొల్పుతోంది.ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒప్పందాన్ని రద్దు చేసుకోలేమని అది ప్రభుత్వ విశ్వసనీయతకు భంగకరం అవుతుందని చట్టసభలో సెలవు ఇచ్చారు. ఇదే తెలుగుదేశం పార్టీ ఒప్పందంప్రకారం విద్యుత్ కొనుగోలు ధర అధికంగా ఉందని, అందువల్ల రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఒప్పందానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.విద్యుత్ కొనుగోలు ధరఅధికంగా ఉన్నమాట నిజం. ఒప్పందం అమలు జరిగితే రాష్ట్ర ప్రజలపై ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది. తెలుగుదేశం పార్టీ కోర్టుకి పోయింది కూడా ఇదే అంశంపై! కోర్టులో కేసు ఇంకా పరిష్కారంకాలేదు.ఇక్కడ సెకిసంస్థ కేంద్రప్రభుత్వ సంస్థ మాత్రమే.అది ఏ విదేశీ సంస్థో అయితే చంద్రబాబు గారు చెప్పినట్లు ప్రభుత్వ విశ్వసనీయత ప్రశ్నార్థకం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

జ్ఞానానికి ప్రాముఖ్యమిద్దాం

పాఠశాలల్లో కుల మత బేధాలను చూపొద్దు. విద్య అందరి హక్కు. జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వాలి అంటూనే ఉద్యోగాల్లో మాత్రంకులం కండిషన్స్ పెట్టడం ఎందుకు? జ్ఞానాన్ని దృష్టిలో ఉంచకోకుండా కేటగిరీ బట్టి ఉద్యోగలిస్తున్న రోజులివి జ్ఞానానికి ప్రాముఖ్యం ఇచ్చి అసమానత్వంను నిర్మూలించిన ప్పుడే విద్యార్థుల చదువుకి తగ్గప్రతిఫలం లభిస్తుంది న్యాయం గెలుస్తుంది.

-కాల్వ నిఖిత, సిద్ధిపేట

తూకాలలో మోసాలు ఆగేదెలా

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి.దీని వల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.ఒక కిలోకూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి.వారు పెట్టె తూకం బాట్లు కిలో వుండడం లేదు.ఎలెక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది.సంబధిత అధికారులు మామూళ్ల మత్తు లో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు..

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

రాజధానికి 'రక్షణ' అవసరం

ప్రస్తుతం అమరావతికి రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోఉంది. చెన్నై నుంచి కర్నూలుకు, కర్నూలు నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి అమరావతికి, అమరావతి నుంచి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నం,విశాఖపట్నం నుంచి మళ్లీ అమరావతి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పరిస్థితి డోలాయమానంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ పరిణామాలన్నీ పరిగణనలోకి తీసుకుని పార్లమెంటు ఉభయ సభల మద్దతుతో అమరావతి రాజధానిని రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా గుర్తించి, భవిష్యత్తులో రాజధాని మార్చాలంటే కచ్చితంగాపార్లమెంటు ఉభయ సభల మద్దతు అవసరం అనేటట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ తెస్తేనే అమరావతికి రక్షణ ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

కైలసాని శివప్రసాద్

విభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధాని నిర్మించే బృహత్తర అవకాశం రావడాన్ని 2014 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవాలుగా స్వీకరించారనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచంలోని ప్రముఖ అయిదు నగరాలలో అమరావతిని ఒకటిగా నిలపాలనే బృహత్తర సంకల్పంతో చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మాణానికి కంకణం కట్టుకున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామాత్యులు నారాయణ ఇటీవల వెల్లడించడం గమనార్హం. రాజధాని కొరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా స్థానిక రైతులనుంచి నామ మాత్రపు వ్యతిరేఖత కూడా లేకుండా 34వేల ఎకరాల సారవంతమైన భూమి లాండ్ పూలింగ్ ద్వారా రాష్ట్రప్రభుత్వం అప్పట్లో సేకరించడం విశేషం. చంద్రబాబు నాయుడిపై ఉన్న ఆచంచలమైన విశ్వాసంతోనే సంవత్సరానికి మూడు పంటలు పండే వేల ఎకరాల భూమిని రైతులు రాజధాని కొరకు స్వచ్ఛందంగా ఇచ్చారనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజధాని కొరకు భూమిని సేకరించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారసంస్థ (ఏ.పి.సి.ఆర్.డి.ఎ)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సి.ఆర్.డి.ఎకు భూసేకరణ, రాజధాని నిర్మాణపు బాధ్యతలతో పాటూ రాజధాని పరిధిలో విస్తృతమైన అధికారాలు కల్పిస్తూ ప్రత్యేక చట్టంప్రభుత్వం రూపొందించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో మధ్యస్తంగా ఉండే యన్.టి.ఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన 58మండలాలు,3 మున్సిపల్ కార్పొరేషన్లు,10 మున్సిపాలిటీలు, 1006 గ్రామ పంచాయితీలలోని 8603 చదరపు కిలోమీటర్లను సి.ఆర్.డి.ఎ పరిధిలోకి ప్రభుత్వం తీసుకువచ్చింది. అందులో 217.23 చదరపు కిలోమీటర్ల అమరావతి రాజధాని ఉండడం గమనార్హం. భూసేకరణ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే రాజధాని నిర్మాణపు నమూనా పరిశీలన కొరకు చంద్రబాబు నాయుడు అనేక దేశ రాజధానులు స్వయంగా సందర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకరంగా భావించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు భవన నిర్మాణపు నమూనాను సింగపూర్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపకల్పన చేయించారు. రాజధాని నిర్మాణపు నమూనా అధికారికంగా ఆమోదం పొందిన తరువాత 2015 అక్టోబర్ 22 విజయదశమి రోజున ఉద్దండరాయునిపాలెంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి రాజధాని శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహింపబడింది. ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక పరిపాలన, శాసనసభ, శాసనమండలి భవనాలకు 2016జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు.2017 జూలై 1నుంచి రాష్ట్రముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పాలన ప్రారంభించడం జరిగింది. శాసనసభ, శాసనమండలి సమావేశాల నిర్వహణ కూడా అక్కడినుంచే ప్రారంభింపబడ్డాయి. సచివాలయం, అసెంబ్లీ, రాష్ట్ర హెచ్.ఒ.డిలలో విధులు నిర్వహిస్తూ హైదరాబాద్‌తో దశాబ్దాల అనుబంధాన్ని ఏర్పరచుకున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి అవాంతరాలు సృష్టించకుండా అమరావతి రాజధాని ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. దేవాదాయ శాఖ, ఏపీఐఐసి లాంటి అనేకశాఖల రాష్ట్ర ప్రధాన కార్యాలయాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తయ్యాయి.ఆ శాఖల అధికారిక కార్యకలాపాలన్నీ ఆ భవనాల నుంచే ప్రారంభమయ్యాయి. 2019 ఫిబ్రవరి 3న దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ హై కోర్టు భవనాలు కూడా ప్రారంభింపబడ్డాయి. అదేసమయంలో న్యాయమూర్తులు, మంత్రులు, శాసనసభ్యులు. ఉన్నతాధికారుల వేలాది నివాస వసతుల భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఈ భవనాలన్నీ నిర్మాణపు చివరి దశకు చేరుకున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు రావడం ఆ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం

కోల్పోయి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం జరిగింది. జగన్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే గతంలో చంద్రబాబు కోట్లాది రూపాయల ప్రజాధనంతో కరకట్టపై నిర్మించిన ప్రజావేదిక భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారనే నెపంతో అదే ప్రజాధనంతో నేలమట్టం చేశారు. కరకట్టపై ఉన్న అక్రమ కట్టడాలతో పాటూ రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ కట్టడాలను కచ్చితంగా నేలమట్టం చేస్తారని జగన్ విశ్వసనీయతను గొప్పగా ఊహించుకొని ఓట్లేసి అధికారం అప్పగించిన రాష్ట్ర ప్రజలు భావించారు. కానీ ప్రజల ఆశలను జగన్ మోహన్ రెడ్డి అడియాశలు చేయడం గమనార్హం. అదేవిధంగా ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీ సాక్షి గా అమరావతి రాజధాని నిర్మాణానికి తన సంపూర్ణ మద్దతు తెలిపిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాజధాని పై యూటర్న్ తీసుకుని మూడు రాజధానుల ముచ్చట ఎత్తుకోవడం యావత్ రాష్ట్ర ప్రజలను షాక్‌కు గురిచేసింది. జగన్ మోహన్ రెడ్డి చేసిన మూడు రాజధానుల ప్రకటన హైదరాబాద్‌తో సుదీర్ఘకాల బంధాన్ని, అనుబంధాన్ని వదలుకొని వచ్చి అప్పుడే రాజధాని ప్రాంతంలో స్థిరపడతున్న ప్రభుత్వ ఉద్యోగులకు కూడా నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. కానీ అయిదు సంవత్సరాల పాలనా కాలంలో మూడు రాజధాను లపై ఒక్క అడుగు కూడా సానుకూలంగా ముందుకు పడిన దాఖలాలు లేవు.గతంలో ప్రతి పక్ష నేత హోదాలో అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి జైకొట్టిన జగన్ అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి హోదాలో నై అనడానికి ఒక్కో పర్యాయం ఒక్కో కారణం చెప్పడం ఆశ్చర్యకరం. అయిదు సంవత్సరాల కాలంలో రాజధాని భూముల విషయంలో టిడిపి నేతలు చేసిన ఒక్క అక్రమం కూడా ఎందుకు రుజువు చేయలేక పోయారో వై.యస్.ఆర్.సి.పి నేతలకే తెలియాలి. అమరావతి కాదు, భ్రమరావతి అంటూ ఒకదశలో రాజధానిని కుల రాజధానిగా చిత్రీకరించేందుకు ఫ్యాన్ పార్టీ నేతలు విశ్వప్రయత్నాలు చేశారు. కొందరు వై.సి.పి నేతలైతే ఏకంగా రాజధాని ప్రాంతంలో చంద్రబాబు స్వీయ సామాజిక వర్గంవారు ఎక్కువగా ఉన్నారు. వారికి లబ్ధి చేకూర్చేందుకే చంద్రబాబు అక్కడ రాజధానికట్టాలని ప్రయత్నించారని వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతం రాజధాని నిర్మాణానికి ఏమాత్రం అనుకూలం కాదు, ఆప్రాంతమంతా మునక ప్రాంతం అని కూడా వై.సి.పి నేతలు వ్యాఖ్యానించారు.వాస్తవంగా అమరావతిప్రాంతం కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. అక్కడ వేలాది కుటుంబాలు తరతరాలుగా స్థిరపడి ఉన్నాయి.వారిలో అనేక కుటుంబాల వారు పటిష్టమైన భారీ భవంతులు ఆప్రాంతంలో నిర్మించుకుని ఉన్నారు.నిజంగా అమరావతి మునక ప్రాంతమైతే వారి పరిస్థితిఏంది ? జగన్ మోహన్ రెడ్డితోపాటూ వై.సి.పి నేతలు అనేకమంది రాజధాని ప్రాంతంలో విలాసవంతమైన బంగ్లాలు,విల్లాలు సొంతంగా నిర్మించుకుని ఉన్నారు. అదేవిధంగా ఆప్రాంతాన్ని శాసన రాజధానిగా జగన్ ప్రకటించారు. దీని అర్థం ఏంది ? అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మించాలంటే లక్షలాది కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది, సమయంకూడా ఎక్కువ తీసుకుంటుంది అందువలన విశాఖపట్నం నుంచి పరిపాలన సాగిస్తామని జగన్ మోహన్ రెడ్డి మరో కారణం తెరపైకి తేవడం రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసింది.జగన్ ప్రకటించినట్లుగానే విశాఖపట్నంలోని రుషికొండపై నుంచి పాలన సాగించాలనే ఉద్దేశంతో జాతీయ పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా సుమారు ఆరు వందల కోట్ల రూపాయలతో పాలస్ లు నిర్మించారు. ప్రస్తుతం ఆ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ప్రస్తుతం అమరావతికి రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం చేతిలోఉంది. చెన్నై నుంచి కర్నూలుకు,కర్నూలు నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి అమరావతికి, అమరావతి నుంచి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నం, విశాఖపట్నం నుంచి మళ్లీ అమరావతి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పరిస్థితి డోలాయమానంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ పరిణామాలన్నీ పరిగణనలోకి తీసుకుని పార్లమెంటు ఉభయ సభల మద్దతుతో అమరావతి రాజధానిని రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా గుర్తించి, భవిష్యత్తులో రాజధాని మార్చాలంటే కచ్చితంగాపార్లమెంటు ఉభయ సభల మద్దతు అవసరం అనేటట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ తెస్తేనే అమరావతికి రక్షణ ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

దేశ భద్రతకు ఆయుధ కర్మాగారాల భరోసా

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలో మార్చి 18వ తేదీని ఆయుధ కర్మాగారాల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల పాత్రను గుర్తించడంతో పాటు, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. 1801వ సంవత్సరం మార్చి 18వ తేదీన కోల్‌కతాలోని కాస్‌సిపూర్ వద్ద మొదటి ఆయుధ కర్మాగారాన్ని స్థాపించారు. భారత రక్షణ సామర్థ్యంలో ఒక కొత్త దశకు నాంది పలికింది. అప్పటి నుండి, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనేక ఆయుధ కర్మాగారాలు ఏర్పడ్డాయి. ఈ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయారు చేస్తాయి. ఈ కర్మాగారాల అభివృద్ధి అనంతర కాలంలో భారత రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. 2021వ సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి, భారత ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును ఏడు ప్రభుత్వ రంగసంస్థలుగా మార్చింది. ప్రస్తుతం ఇవి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ బోర్డ్ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఈ కర్మాగారాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. భారత దేశం స్వయం సమృద్ధి సాధించడంలో ఈ కర్మాగారాలు సహాయ పడతాయి. ఈ కర్మాగారాలు అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. భారత దేశం రక్షణ

అవసరాలను తీర్చడంలో ఆయుధ కర్మాగారాలు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఆయుధ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండ్లు, యుద్ధ సామగ్రి, రక్షణ పరికరాలు, వాహనాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు మొదలైన వాటిని తయారు చేస్తుంటాయి. ఇవి దేశ భద్రత కోసం అందించే సేవలు ఎంతగానో విలువైనవి. ఈరోజున, ఆయుధ కర్మాగారాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆయుధ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు వంటివి నిర్వహిస్తారు. ఈ వేడుకలలో ఆయుధ కర్మాగారాల ఉద్యోగులు, అధికారులు ఇతరులు పాల్గొంటారు. యువతలో రక్షణ రంగంపై ఆసక్తిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విధంగా ఆయుధ కర్మాగారాల దినోత్సవం దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల ప్రాముఖ్యతను తెలియ జేస్తుంది. దేశ భద్రతను సుస్థిరంగా నిలుపు కోవడంలో ఆయుధ కర్మాగారాలు వహిస్తున్న పాత్ర అమోఘం. ప్రస్తుత యుగంలో విదేశీ ఆయుధాల మీద ఆధార పడకుండా స్వదేశీ తయారీకి ప్రాధాన్యత ఇచ్చే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసు కుంటోంది. ఆయుధ నిర్మాణంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న ఆత్మనిర్భర్ భారత్ సంకల్పానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. ●

పెట్టుబడిదారీ విధానానికి పరాకాష్ఠ

డా. ఎస్. తిరుపతయ్య

భారతదేశంలో ఫాసిస్టు పాలన నడుస్తున్నదా లేదా అనే విషయంలో చాలామంది గందరగోళ పడుతున్నారు. నిజంగా ఈరోజు మనదేశంలో అటువంటి పాలన అమలవుతున్నదో లేదో తెలియాలంటే అసలు ఫాసిజం అంటే ఏమిటో తెలియాలి. ఫాసిజం నిర్వచనం కంటే ఫాసిజం ఒక దేశంలో ఏ పరిస్థితులలో తలెత్తుతుంది, దానికి కారణమయ్యే నిర్ణయాత్మక శక్తులు ఏమిటి? అనే విషయాలలో కూడా ప్రపంచవ్యాప్తంగా మార్సిస్ట్ శిబిరంలోనే తీవ్రమైన భిన్నాభిప్రాయాలున్నాయి. ఫాసిజం రావాలి అనంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో ఉండ

ప్రత్యేక అలంకరణలో పరమేశ్వరుడు

తాడిపత్రిటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో, వెండి ముఖం కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవరసిద్ధివినాయకునికి అభిషేకాలు

తాడిపత్రిటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

సంకటహర చతుర్థి సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమందిరంలోని శ్రీవరసిద్ధివినాయకునికి సోమవారం సాయంత్రం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ అభిషేకాలు నిర్వహించారు. అలాగే అర్చనలు, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి

- ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నేతలు.

అనంతపురం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త

మహా ధర్నాకు తరలి వెళ్లిన పంచాయతీ కార్మికులు

పంచాయితీ నిధులతో సంభందం లేకుండా ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని,గత 8 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జిఓఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి సర్వీసును బట్టి కార్మికులందరిని రేగ్యులర్ చేయాలని అక్రమంగా తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోఎంఎస్ నెంబర్ .551 ప్రకారం కార్మికులందరికీ గుర్తింపుకార్డులు,కనీసవేతనాలు, ఈపిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి ప్రతినెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి, బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి.జీఓలు 132, 57, 680 లను ఏ విధమైన మినహాయింపులు లేకుండా అమలు చేయాలి. పార్ట్ టైమర్స్ కు ప్రభుత్వమే ఎం టి ఎస్ వేతనాలు చెల్లించాలన్నారు.కార్మికులందరికీ యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు, బ్లీచింగ్ ఛార్జీ, టవల్స్, పనిముట్లు, కిట్లు సకాలంలోఅందించాలన్నారు .రాష్ట్రంలోని సుమారు 13500 గ్రామ పంచాయతీలలో మూడుకోట్ల మంది ప్రజలకు 28,000 మంది కార్మికులు సేవలు అందిస్తున్నారు. దేశానికిస్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు కావస్తున్నది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ పాలకులు, జెండాలు మారుతున్నాయి తప్ప పంచాయతీ కార్మికుల జీవితాలలో ఏ మార్పూలేదని తమప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులెవరూ చేయలేనివిధులునిర్వహిస్తు, ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలప్రాణాలు కాపాడుతున్న, కార్మికుల బాగోగుల గురించి ఏ ప్రభుత్వంపట్టించుకోవడంలేదన్నారు. పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీఓలు దశాబ్దాల తరబడి అమలు కావడం లేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1999 లో సాధించుకున్న జిఓ ఎం ఎస్ నెంబర్ 551 లో పంచాయతీ కార్మికులందరికీ గుర్తింపుకార్డు, కనీసవేతనాలు, ఈపిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయలేదు. 2019 ఫిబ్రవరి 8వ తేదీ జారీచేసిన జిఓఎంఎస్ నెంబర్ 132 లో గుర్తింపు కార్డు, కనీస వేతనం, పి ఎఫ్. ఈఎస్ఐ ప్రతినెల 5వతేదీలోపు జీతాల చెల్లింపు దహన సంస్కారాలకు రు 15000/ లు చెల్లింపు, గ్రీన్ అంబాసిడర్ లకు 2020 జనవరి నుండి నెలకు రూ. 10000/లుజీతంచెల్లిస్తా మంటూ 2019 అక్టోబర్ లో జారీచేసిన జీఓలు ఏ ఒక్కటీ అమలుకినోచుకోలేదని కార్మికులకు గత 8 ఏళ్లుగా ఒక్క పైసా కూడా జీతాలు పెంచలేదు. రాష్ట్రమంతా ఒక్కటే జీతం చెల్లించడం లేదు. రూ.2500/ నుండి 12000/ లు ఇస్తున్నారు. వీరిలాగే పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం రూ.24500/లు, 21000/ లు చెల్లిస్తూ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమ ఒలకబోస్తున్నాయి. పార్టమర్స్ కు మినిమమ్ టైంస్కేల్ జీతాలు ప్రభుత్వం చెల్లించకుండా పంచాయితీల మీద నెట్టేస్తూ మోసం చేస్తున్నాయి. ఇస్తున్న నామమాత్రపు జీతాలు సైతం ప్రతినెలా ఇవ్వరు. బకాయిజీతాలు అడిగితే పొట్టమీద దెబ్బకొడుతున్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర వంటి ఆకర్షణీయ నినాదాలతో హెరెత్తిస్తూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారానికి వందల, వేలకోట్లరూపాయల ప్రజాధనాన్ని మంచినీళ్లలా పాలకులు ఖర్చుచేస్తున్నారు. నిత్యాఅవసర సరుకులధరలు, కరెంట్చార్జీలు, పెట్రోలు, డీజల్, వంట గ్యాస్ ధరలు విద్యా వైద్య ఖర్చులు ఇంటి కిరాయిలు అనేక రెట్లు పెరిగాయి. ప్రతి నెలజీతాలు రాకపోవడంతో కిరాణా షావుల్లో అప్పులుతీర్చ లేక అవమానాలుఎదుర్కొంటున్నారు. తమ బిడ్డలకు మూడుపూటలా కడుపు నిండా తిండి కూడా పెట్టుకోలేని దుస్థితి లో బతుకుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరతాయని ఇతర కార్మికులతో పాటు గ్రామ పంచాయతీ కార్మికులు కూడా ఆశించారు. గత వైసిపి పాలనలో రాజకీయ కక్ష సాధింపులతో అనేక మందిని అక్రమంగా తొలగించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పాలనలోను వందలాది మంది కార్మికులను అక్రమంగా తొలగించారు. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి, జీత భత్యాలు పెంచాల్సిన సమయం. గ్రామ పంచాయితీలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మరియు పంచాయతీరాజ్శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు పదే పదే ప్రకటిస్తున్నారు. కానీ పంచాయతీ కార్మికుల ఊసెత్తడంలేదు.

ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను దారిద్ర్యంనుండిగట్టెక్కించాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు విజయవాడ ధర్నాచౌక్ లో నిర్వహించిన మహాధర్నా లో అనంత రూరల్ మండలం లోని గ్రామ పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయయడం జరిగిందన్నారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి కళ్యాణమండపం పునర్ నిర్మాణానికి ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి శ్రీకారం

-గుంటూరుకు చెందిన శిల్పులతో ఆలయ మండపం పనులు

- మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడపత్రిటౌన్, మార్చి 17 ప్రభాత వార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి కళ్యాణమండపం పునర్ నిర్మాణానికి ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జె.సి ప్రభాకర్‌రెడ్డి శివాలయంలో జరుగుతున్న ఆలయ మండపం పునర్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో గుంటూరుకు చెందిన 15 మంది శిల్పులతో నాణ్యతతో కూడిన పనులను వేగవంతం అయ్యేలా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామన్నారు. పురాతన ఆలయాలను పోగొట్టుకుంటే జీవితం వ్యర్థమని ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. మీ పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ కూడా నేర్పాలని అలా అయితేనే మీ పిల్లలు సమాజంలో ముందుకెళతారన్నారు. శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి, శ్రీఅశ్వత్థనారాయణస్వామి, ఆలూరుకోన శ్రీరంగనాథస్వామి, యాడికి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయాలన్నింటినీ కూడా తాను ప్రజల సహకారంతో పరిరక్షిస్తానన్నారు. భావితరాలకు దేవాలయాల విశిష్టత ఏంటో చూపిస్తానని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

యల్లనూరు, మార్చి 17 ప్రభాతవార్త

శ్రీలక్ష్మీవేంకటరమణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం అంకు రార్పణ, రాత్రి ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఇఒ మురళీకృష్ణ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు సింహవాహనంపై విహరించనున్నారు. 19న శేషవాహనము, 20న హనుమంతవాహనము, 21న గరుడవాహనం, 22న ఉదయంనశ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామి కళ్యాణం, రాత్రి స్వామివారు గజవాహనంపై దర్శనమివ్వనున్నారు. 23న రథోత్సవం, 24న అశ్వవాహనం, 25న పూర్ణాహుతి, ఉదయం వసంతోత్సవము, రాత్రి హంసవాహనం, 26వతేదీ ఏకాంతోత్సవంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ఇఒ తెలిపారు.

వైద్యులను నియమించాలని వినతి

తాడిపత్రిటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

తాడిపత్రి పట్టణంలోని టైలర్స్‌కాలనీ, పాతకోట, అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు దాదాపు రెండు సంవత్సరాల నుండి వైద్యులు లేక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను నియమించాలని కోరుతూ సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చిరంజీవియాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు లేక పేద, మధ్య తరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే దాదాపు వెయ్యి నుండి 1500 రూపాయల వరకు ఖర్చవుతోందన్నారు. కావున అధికారులు, ప్రజా నాయకులు స్పందించి పేదల ఆసుపత్రులైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద, మధ్యతరగతి ప్రజలతో కలిసి సిపిఐ పార్టీ తరుపు ధర్నా చేస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, సూరి, రమణ, రత్నమయ్య, అబ్రహం, నాగార్జున, శివ, తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన కేతిరెడ్డి రమాదేవి

విశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కేతిరెడ్డి రమాదేవి

తాడిపత్రిటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని గాజుల కృష్ణప్పవీధిలోని శ్రీలక్ష్మీసత్యనారాయణ స్వామి కళ్యాణమండపంలో సోమవారం సీనియర్ పాత్రికేయులు వీరశేఖర్‌రెడ్డి కుమార్తె శ్రీవల్లి, పగిడాల ప్రశాంత్‌కుమార్‌రెడ్డిల నిశ్చితార్థవేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవితో పాటు వైసిపి నాయకుడు కంచం రామ్మోహన్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ వైసిపి నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, యాగంటిపల్లి సర్పంచ్ వరలక్ష్మి, కాటసాని ఆదెమ్మ, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగిడాల శశికళారెడ్డి. పోచంరెడ్డి శ్యామసుందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన దంపతులైన శ్రీవల్లి, పగిడాల ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలను ఆశీర్వదించారు.

విద్యా సామాగ్రి పంపిణీ

నంబులపూలకుంట, మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రం బీసీ హాస్టల్‌లో 10 తరగతి విద్యార్థులకు శ్రీ వైకుంఠం నారాయణస్వామి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో మండల కేంద్ర పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ ఆంజనేయులు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం ఆనందంగా ఉన్నదని అలాగే 10విద్యార్థులకు ఎలాంటి భయాందోళన, ఒడిదుడుకులు లేకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరసింహులు చంద్రశేఖర్ కిరణ్ కుమార్ హాస్టల్ సిబ్బంది వెంకట్ రెడ్డి, బికారి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి చెరువులను కాపాడండి

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో వున్న దేవర చెరువు కబ్జాకు గురైందని, అంతే కాకుండా మండల పరిధిలోని పెద్ద చెరువు, ధనియానిచెరువు మొదలగు అన్ని చెరువులు కబ్జాదారుల కబందహస్తాల నుండి కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్రనాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. ముఖ్యంగా దేవర చెరువు కి సంబంధించి నసర్వే నంబర్ 580లో 61 ఎకరాల 58 సెంట్లు భూమి విస్తీర్ణం కలిగి ఉన్నట్లు రికార్డులు పేర్కొంటున్నాయని, కాని క్షేత్ర స్థాయిలో చెరువు విస్తీర్ణం సగానికి సగం పైగా ఆక్రమించుకున్నారని తెలిపారు. చెరువులు కబ్జాకు గురైతే నీరు నిలువ లేకుండా పోవడమే కాకుండా, వ్యవసాయానికి, పశువులకు నీరు లేకుండా పోతుందని, చెరువుల విస్తీర్ణం రోజురోజుకు తగ్గిపోతుండటంతో బోరు బావుల్లో నీరు తగ్గిపోయి పంటలు పండించే రైతులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉందని తహసీల్దార్‌కు తెలిపారు. చెరువు ఆక్రమణలపై ఇదివరకే గతంలో వున్న అధి కారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కబ్జా దారుల నుండి భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం భావ్యం కాదని, చెరువులకు సంబంధించి నభూ ములను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల నుండి చెరువు భూములను కాపాడ వలసిందిగా రైతుల పక్షాన సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ఉప కార్యదర్శి గంగులప్ప, జిల్లా మహిళా గౌరవ కార్యదర్శి ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొక్కంటి క్రాస్‌లో వీధి దీపాలు వెలగడం లేదు

- పట్టించుకోని అధికారులు.... సిపిఐ

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

తనకల్లు, మార్చి 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో వివిధ గ్రామాలలో వీధి దీపాలు వెలగడం లేదని సోమవారం తహసీల్దార్‌కు సిపిఐ నాయకులు, గ్రామ ప్రజలు, రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల అధ్యక్షుడు రెడ్డప్ప మాట్లాడుతూ ఎన్నో నెలల నుండి కొక్కంటి క్రాస్‌లో వివిధ గ్రామాలలో వీధి దీపాలు వెలగడం లేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకొన్న పాపాన లేదని ఆయన అన్నారు. కొక్కంటి క్రాస్ పెట్రోల్ బంక్ నుండి నల్లగుంట్లపల్లి వరకు వీధి దీపాలు వెలగడం లేదని, హైవే రూట్‌లోనే వీధి దీపాలు వెలగడం లేదంటే గ్రామాలలో కొంతమంది సర్పంచులు అది కూడా పట్టించుకోవడం లేదని, ఎంపిడిఓ, ఈఓఆర్డీ కూడా ఇలాంటి గ్రామాలను పరిశీలించి తగు చర్యలు తీసుకొని వీధి దీపాలు వెలిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, చౌడప్ప యాదవ్, ఇక్బాల్, నరసింహులు, కిష్టప్ప, చంద్ర, పారేసు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలి

- వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో డిపి ఓ, డి ఎల్ పి ఓ.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న డిపీ ఓ

అనంతపురం రూరల్ మార్చి 17 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం పంచాయతీలో ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలని ఈ ఓ ఆర్ డి, పంచాయతీ కార్యదర్శులకు డిపి ఓ నాగరాజు నాయుడు,డి ఎల్ పి ఓ విజయ్ కుమార్ తెలియజేశారు. సోమవారం ఛాంబర్ లో ఆయన ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్య దర్శులు హిదయతుల్లా, ప్రవీణ్ బాబు, శ్రీధర్ రావు, బాబా ఫక్రుద్దీన్, గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ ల తో సమావేశం నిర్వహించి పంచాయతీలోని వెబ్సైట్లో గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇంటి పన్నుల వివరాలు పనేతరలు, మరియు గ్రామపంచాయతీ ప్రొఫైల్ కి సంబంధించిన అన్ని వివరాలు నమోదు పై వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంటి పన్నులు పంచాయతీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాల నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరై ఎవరి పనులు వారు నిర్వచించుకుని పంచాయతీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుని, అదేవిధంగా వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య రానివ్వకుండా జాగ్రత్తగా చూసుకోవాలి అని వారికి తెలియజేశారు.

చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఐ శివరాముడు

ముదిగుబ్బ, మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముదిగుబ్బ బస్టాండ్ కూడలిలో ముదిగుబ్బ ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ శివరాముడు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిత్యం ప్రయాణం చేసే ప్రయాణీకులకు అందుబాటులో వుండేవిధంగా బస్టాండ్ కూడలిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరికి తాగునీరు అందించడం పట్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పివిఎస్ పాఠశాల కరస్పాండెంట్ నాయుడు, విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ సింగారెడ్డి, వివేకానందపాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పదవ తరగతి పరీక్షలు

ఓబుళదేవరచెరువు, మార్చి 17, ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్, విజ్ఞాన్, మస్తాన్ పాఠశాలలో సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగాయి. మొదటి రోజు తెలుగు పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. 692 మంది విద్యార్థులకు గాను 689 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయినట్లు ఎంఈఓలు సురేష్, రమణలు తెలిపారు. తహశీల్దార్ అనంత ఆచారి, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్‌లు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాటు సారా నిర్మూలన పై అవగాహన సదస్సు

నాటు సారా నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నల్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త

డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ నాగ మద్దయ్య ఆదేశాల మేరకు తనకల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో నాటు సారా ప్రాణాలకు హాని చేస్తాయని గ్రామ ప్రజలు ఎవరు కూడా నాటు సారాయి తయారు చేయడం సేవించడం అమ్మకం చేయకూడదని చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం నాటు సారాయి తాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి కళాజాత బృందం ప్రజలను చైతన్యపరిచారు. నల్లచెరువు మండలం బాలేపల్లి తండా నందు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సజ్ ఆఫీసర్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ నాటు సారాయి నిర్మూలన గురించి మరియు నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా తమ వంతు కృషి చేయాలని కోరుతూ గ్రామ పెద్దల సమక్షంలో నాటు సారా తయారీ మరియు అమ్మకాలు చేసే వారితో ఇకపై నుండి ఎప్పుడు కూడా నాటు సారాయి అమ్మకం గానీ తయారీ గానీ చేయమని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా ప్రజలందరూ నాటు సారాయి తయారీ మరియు అమ్మకానికి స్వస్తి పలకాలని తమ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సజ్ ఆఫీసర్ గోవింద్ నాయక్, తనకల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మారుతి రావు, ఎస్సు జీలనీ బాషా, నల్లచెరువు మక్బూల్ బాషా రెవిన్యూ, ఫారెస్ట్, మరియు ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, గ్రామ మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

గుడి నిర్మాణానికి నీటి సౌకర్యం

నంబులపూలకుంట, మార్చి 17 ప్రభాతవార్త

ఆలయ నిర్మాణ స్థలంలో పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపిడిఓ

మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ఇన్చార్జ్ ఎంపీడీవో అంజనప్ప శ్రీ వైకుంఠ నారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మండల కేంద్ర నడింబోటు కొండ వద్ద త్వరలో గుడి నిర్మాణం పనులు ప్రారంభించడానికి నీటి సౌకర్యం కల్పించారు. ఆలయ నిర్వాహకులు ఇబ్బందిగా ఆలయ నిర్మానానికి నీటి కొరత ఉన్నదని అడగగా ఆయన వెంటనే స్పందించి మండల కేంద్రం త్వరలో నిర్మించబోతున్న శ్రీ వైకుంఠ నారాయణస్వామి దేవాలయ స్థలం వద్దకు పరిశీలించి నీటి సౌకర్య అవసరమైన గుర్తించి భక్తుల సౌకర్యం కొరకు పంచాయతీ వివిధ ఫండ్స్ ద్వారా అయినా నీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ హిమబిందు వాటర్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆమె స్పందించి భక్త భక్తులకు గుడి నిర్మాణకి వాటర్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల జిల్లా కార్యదర్శిగా మంచి శివశంకర్

కదిరి, మార్చి 17 ప్రభాతవార్త

చేనేతలను దగా చేసిన కూటమి ప్రభుత్వం...!

చేనేతలకు బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ...అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన.

కళాజ్యోతి సర్కిల్లో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న చేనేత కార్మికసంఘంనాయకులు.

ధర్మవరం, మార్చి 17 (ప్రభాతవార్త)

చేనేతలకు రాష్ట్ర బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో స్థానిక కళాజ్యోతిసర్కిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడగవెంకటనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు చేనేత కార్మికులకు అన్ని విధాల ఆదుకుంటామని, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేస్తామని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని సొసైటీలకు ఆప్కో ద్వారా ఇవ్వాల్సిన బకాయిలు తీర్చడానికి నిధులు కేటారుస్తామని ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్ల లు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో రూ2వేలు కోట్లు కేటాయించి ఆదుకుంటారని ఆశించిన నేతన్నలకు నిరాశే మిగిలిందన్నారు. కేవలం రూ.138 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం రూ.24వేలు పథకాన్ని రద్దుచేశారని ఆవేదనవ్యక్త 0 చేశారు. చేనేతవస్త్రాలకు రిబేట్ తోపాటు సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని, కార్మికులు రెండున్నర సెంట్లస్థలంవచ్చి వర్క్షెడ్తోకూడిన ఇంటినిర్మించాలని తదితరడి మాండ్లను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా మంత్రిసత్యకుమార్యాదవ్ ధర్మవరంలో చేనేతల ఆత్మహత్యలు, వలసల నివారణకు, కార్మికులకు ఉపాదిఅవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికసంఘం జిల్లాఅధ్యక్షుడు పోలాలక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడడు చెన్నంపల్లి శ్రీనివాసులు జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు ఆదినారాయణ శ్రీనివాసులు, శ్రీదర్, బాలరంగయ్య, కొండ, పెద్దకోట్ల గణేశ్, కేశవ, రమణ, మల్లికార్జున, రమేశ్ పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను అంత స్పీడుగా ట్రాక్టర్లలో తీసుకెళ్లాలా..

- ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు

అగళి, మార్చి 17 ప్రభాతవార్త

ప్రభుత్వం పేదలకు ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఇళ్ల నిర్మాణాలతోపాటు మరుగుదొడ్ల నిర్మాణాలు, ఇతర చిన్నాచితక పనులకు ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం అనుమతిచ్చింది. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు స్వార్థ పరులు దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న సువర్ణముఖి నది నుంచి ఇసుకను తీసి డంప్ చేయడంతోపాటు కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కొ వ్యక్తి నాలుగైదు ట్రాక్టర్లను పెట్టి ఇసుకను దోచుకున్నారు. మండల కేంద్రమైన అగళికి ఆర కిలోమీటర్ దూరం కూడా సువర్ణముఖి నది లేదు. ఉచిత ఇసుకను ట్రాక్టర్ వారు ఇసుకను నింపుకుని చాలా వేగంగా మండల కేంద్రంలో ఇసుక ట్రాక్టర్లు తిరుగుతున్నాయని, మండల కేంద్ర ప్రజలు ఆ ఇసుక ట్రాక్టర్ల వేగానికి భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో అదికూడా రెండు ఇరుకైన రోడ్లు ఉన్నాయి, పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులతోపాటు ఇతరాత్ర పనులకు పల్లెల నుంచి మండల కేంద్రానికి ప్రజలు వస్తుంటారు. దీంతోపాటు చిన్న పిల్లలు, విద్యార్థులు వృద్ధులు రోడ్లపై తిరుగుతుంటారు. ఇసుక నింపుకునేట్రాక్టర్లు మాత్రం చాలా వేగంగా కేవలం 10 నిమిషాల్లోనే సువర్ణముఖి నది నుంచి ఇసుకను మండల కేంద్రంతోపాటు రామాపురం, ఇతర పల్లెలకు సులభంగా తరలిస్తున్నారు. వేగం వల్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. నూతనంగా హైవే రోడ్డు నిర్మించడంతో హైవే రోడ్డు నిబంధనలు తెలియక పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సందర్భంలో కొందరు ఇసుక రవాణా చేసేవారు ట్రాక్టర్లను వేగంగా ఇసుక నింపుకుని తోలుతున్నారని ప్రజలుభయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత పోలీసులు చొరవ తీసుకుని అతివేగంగా తోలే ట్రాక్టర్ వారితోపాటు ద్విచక్రవాహనాల్లో నలుగురిని, ముగ్గురిని వేసుకుని సైలెన్సర్లను తీసి బండ్లు నడిపేవారిపై కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న టిడిపి నాయకులు

శుభకార్యంలో పాల్గొన్న దృశ్యం

అమరాపురం మార్చి 17ప్రభాతవార్త

మండల పరిధిలోని కనకనపల్లిగ్రామంలోని టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కనకనపల్లి మంచు తారక్ సోదరులు వినయ్ కుమార్ ,కావ్య, మంజునాథ్,కీర్తిల వివాహవేడుకల్లో మండల టిడిపి నాయకులు పాల్గొని వదూవరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మారుతిప్రసాద్, దాదాపిర్, రామకృష్ణ, మాజీ సర్పంచులు చంద్రప్ప,పాండురంగప్ప తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు మంజుతారక్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

తాడిమర్రి మార్చి 17(ప్రభాతవార్త)

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ శ్యామ్ రావు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తాడిమర్రి కునుకుంట్ల దాడి తోట పిన్నదరి ఆత్మకూరు నారసింపల్లి జేవిఎం ఆర్డిటి స్కూల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల సోమవారం నిర్వహించిన తెలుగు పేపర్ మొత్తం విద్యార్థుల సంఖ్య 226 గైర్హాజరు 3 విద్యార్థులు హాజరైన విద్యార్థులు మొత్తం223 వీరి కోసం మొత్తం 10 గదులు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుచున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ శ్యామ్ రావు ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో పోలీసులు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి కానిస్టేబుల్ మన్సూర్, విష్ణు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విడపనకల్లు మార్చి 17 ప్రభాతవార్త :

మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎంఈవో శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో 658 మంది విద్యార్థులకు గాను 621 మంది హాజరయ్యారు. 37 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలలో నామినేషన్లు దాఖలు చేస్తున్న న్యాయవాదులు

పెనుకొండ మార్చి 17 ప్రభాతవార్త



నామినేషన్లు దాఖలు చేస్తున్న న్యాయవాదులు

పెనుకొండ బార్ అసోసియేషన్ 202526 సంరానికి గాను నేడు ఎలక్షన్ అధికారుల సమక్షంలో పలు పదవులకు పలువురు న్యాయవాదులు ఎన్నికల అధికారి వద్ద నామినేషన్లు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం పట్టణంలో కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో నామినేషన్ లువేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు 202526 సంవత్సరానికి గాను జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ మేరకు ఈనెల 10వ తేదీ సీనియర్ న్యాయవాది బి అబూబకర్ మరియు సినరేంద్రరెడ్డిని ఎన్నికల అధికారులుగా నియమించడం జరిగింది. నియమించడం జరిగింది. ఎన్నికల షెడ్యూల్ మేరకు నామినేషన్ ప్రక్రియలో భాగంగా అధ్యక్షులు స్థానానికి న్యాయవాది జి.మదన్ మోహన్రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.మోహన్నాయక్, సెక్రటరీగా బి. కృష్ణ మూర్తి, జాయింట్ సెక్రటరిగా బి.శ్రీరాములు, అదనపు జాయింట్ సెక్రటరిగా ఎస్.విశ్వనాథ్ నాయక్, కోశాధికారిగా డి. రాజేష్ నాయక్, లైబ్రరీ సెక్రటరిగా అబ్దుల్ ముజీబ్ ఖాన్ పఠాన్ మరియు కార్యనిర్వాహక సభ్యులుగా సి.ఆర్. నాగార్జున, జి.దయానంద రెడ్డి, ఎం.నాగేశ్వరి, వి.ధర్మేంద్ర రెడ్డి, కే.హరీష్, మహమ్మద్ అబ్దుల్ రాఫీ నామినేషన్ వేయడం జరిగింది. వీరిని నామినేషన్లను బలపరిచిన సీనియర్ న్యాయవాదులు ఎం.భాస్కర్ రెడ్డి, టీ.చంద్రశేఖర్రెడ్డి, డి.వి.శివారెడ్డి, ఆర్.శ్రీకాంత్రెడ్డి, కే.గుండచారి, వై.లక్ష్మి నారాయణ. ఎం.శ్రీనివాసులు, ఎల్.విశ్వనాథ్, ఎండీ.అసిఫ్, ఎండీ.షన్వాజ్, జి.శరత్ బాబు మరియు వైసీ.అశ్వర్థ నారాయణలు ఉన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ నెల 19032025 నామినేషన్లు పరిశీలన, 20032025 నామినేషన్లు ఉపసంహరణ 21032025 న అభ్యర్థుల ప్రకటన, 2703 2025 న పోలింగ్ జరగుతుందని ఎలక్షన్ అధికారులు అబూబకర్ సి నరేంద్ర రెడ్డి లు తెలియజేసారు. జరగబోయే ఎలక్షన్ ప్రక్రియ పూర్తిగా హై కోర్ట్అఫ్ఆంధ్రప్రదేశ్ వారి అదేశాల ప్రకారం జరున్నట్లు వారు తెలియజేశారు.

పదవ తరగతి తెలుగు పరీక్షకి 210 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు

కొత్తచెరువు మార్చి 17 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా తొలి రోజు తెలుగు పరీక్ష జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఓ జి కృష్ణప్ప తెలిపారు సత్య సాయి జిల్లాలో మొత్తం రెండు డివిజన్లో లో పరీక్షలు నిర్వహించారు పెనుగొండ డివిజన్ పరిధిలోని 55 పరీక్ష కేంద్రాల్లో11381 మంది విద్యార్థులు గాను11252 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు129 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అలాగే ధర్మవరం డివిజన్ పరిధిలో 49 పరీక్షా కేంద్రాల్లో 10012 మంది విద్యార్థులు గాను 9931 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు 81 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు జిల్లాలోమొత్తం 104 సెంటర్లలో 21393 మంది విద్యార్థులు గారు21183 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మొత్తం210 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు పరీక్ష హాజర నమోదు శాతం 99.02 నమోదు కావడం జరిగింది.

మీటర్ రీడర్స్కు ఉద్యోగభద్రత కల్పించాలి...!

ధర్మవరం, మార్చి 17 (ప్రభాతవార్త)

మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడాతూ.... ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ గా గత 20ఏళ్లగా పనిచేస్తున్నామన్నారు. అయితే రీచార్జ్ మీటర్లు వస్తున్న క్రమంలో మీటర్ రీడర్స్ ఉపాది కోల్పోయే అవకాశం ఉందన్నారు. కావున మంగళవారం ట్రాన్స్ కో డీఈ కార్యాల్నయ ఎదుట, 20న ఎస్సీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నామన్నారు. 24న కలెక్టరుకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా 275 సీఎండీ కార్యాలయం ఎదుట కూడా దర్నాకు సిద్ధమయ్యామన్నారు.అదే విధంగా కనీస వేతనం అమలుచేయాలని, మీటర్ రీడర్స్కు ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికి ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టిరమణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మ పుగుమదు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్ జిల్లా. కోశాదికారి బీసీ దస్తగిరిరాజు, నాయకులు జగదీశ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

వేసవి తాపానికి తట్టుకోలేక నీటి తొట్టెలో ఈత కొడుతున్న విద్యార్థులు

తాడిమర్రి మార్చి 17(ప్రభాతవార్త)

నీటి తొట్టెలో స్నానం చేస్తున్న స్కూల్ విద్యార్థులు

మండల మండల వ్యాప్తంగా బగ్గు మంటున్న ఎండలు వేడికి తట్టుకోలేక స్కూల్ విద్యార్థులు తాడిమర్రి పరిధిలో విలేకర్ల సమావేశ భవనం సమీపంలో ఏర్పాటు చేసిన నీటి తొట్టిలో విద్యార్థులు వేసవి వేడిమికి తట్టుకోలేక ఈత కొట్టడం జరిగింది. ఈరోజు (సోమవారం) మండల వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు దాటడంతో ప్రజలు బయటకు రావడానికి బెంబేలు ఎత్తుతున్నారు. ప్రారంభ నెలలోనే ఎండలు ఇలా ఉంటే రాబోయే రెండు నెలలు రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అని రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఒంటిగంటకే సచివాలయానికి తాళం!

అమరాపురం మార్చి 17 ప్రభాతవార్త



సచివాలయమునకు తాళం వేసి ఉన్న దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామంలోని సచివాలయం 2 నందు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకే సచివాలయ సిబ్బంది తాళం వేసి ఉండటంతో గ్రామ కార్యదర్శి నరేష్ బాబు మరియు వివిధ పనుల నిమిత్తం సచివాలయం వచ్చిన ప్రజలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, లాయర్ రంగస్వామి తదితరులు సచివాలయం బయట వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలు అందాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ విధులకు సక్రమంగా హాజరుకాకుండా వేళలు పాటించకుండా విధులకుడుమ్మాకొట్టే సిబ్బంది ద్వారా ప్రతినిత్యం ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కాకుండా కార్యాలయం వద్ద ఇలా వేచి చూసే పరిస్థితి నెలకొన్నట్లు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

గుమ్మఘట్ట మార్చి 17 ప్రభాత వార్త :

మండల పరిధిలోని పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎంఈవో 2 రామచంద్ర తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కెజిబివి గుమ్మఘట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గుమ్మఘట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గోనభావి మొత్తం 655 మంది విద్యార్థులకు గాను 645 మంది హాజరయ్యారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించి ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి

కొత్తచెరువు మార్చి17 ప్రభతవార్త

ఐసిడిఎస్ నుతన పిడి తోట శ్రీదేవి

శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి సోమవారం శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో పిడిగాపదవి బాధ్యతలు చేపట్టారు గుంటూరులోని ఐసీడీఎస్ డైరెక్టరేట్ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీదేవిని శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు అందజేశారు 2008 బ్యాచ్ కు చెందిన శ్రీదేవి.. అనంతపురం జిల్లా తాడిపత్రి ఏసీడీపీఓగా గతంలో పోస్టింగ్ ఇచ్చారు అయితే డిప్యూటేషన్ పై డైరెక్టరేట్ లో పని చేస్తున్న ఆమెను శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా నియమించారు.ఇప్పటి వరకు ఇంచార్జ్ పీడీగా పని చేసిన ఓ.డి.చెరువు సీడీపీఓ సుధా వరలక్ష్మి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు కొత్త పీడీ శ్రీదేవి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు పూలమొక్క అందించగా.. ఆమెకు కలెక్టర్ చేతన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి వెళ్లారు. కొత్త పీడీకి ఐసీడీఎస్, ఐసీపీఎస్, సఖి సెంటర్, డీపీసీ, చైల్డ్ లైన్ ఉద్యోగులతో పాటు సిబ్బంది పలువురు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నీటి సమస్యను తీర్చాలని మహిళల నిరసన

అగళి, మార్చి 17 ప్రభాతవార్త

ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీ ముకడాంపల్లి ఎస్సీ కాలనీ వాసులకు గత నెల రోజుల క్రితం సర్పంచు నరసింహమూర్తి బోరు తవ్వించారు. బోరులో సంవృద్ధిగా నీరు పడ్డాయికానీ మోటారు బిగించక పోవడంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి నీటిని మోస్తున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తక్షణమే తాగునీటి బోరుకు మోటారు స్ట్రార్టర్ను అమర్చి నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికుడి మృతి నివాళులు అర్పించిన సర్పంచ్

గుడిబండ మార్చి 17 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ముత్తుకూరు పంచాయతీలో చెందిన పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న కెకె పాళ్యం గ్రామానికి తిప్పేరుద్రప్ప (60) అనారోగ్యం కారణంగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

మా రైతుల భూములను తీసుకోకండి

మడకశిర మార్చి 17 ప్రభాతవార్త;

తహశీల్దార్కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయతీ పరిధిలోని గౌడనహళ్ళి, తురకవాండ్లపల్లి, జమ్మాన్పల్లి గ్రామాలకు చెందిన రైతుల భూములను ప్రభుత్వం ఏపిఐఐసీ ద్వారా ఎస్సీజెడ్ పేరుతో సేకరించడం ద్వారా తామంతా రోడ్డున పడాల్సి వస్తుందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రైతులు వ్యవసాయం చేస్తున్న భూములను పరిశ్రమల పేరుతో సేకరించడం ఆపాలని సోమవారం స్థానిక తహశీల్దార్కు వినతిపత్రాన్ని సమర్పించారు. తామంతా వ్యవసాయం చేస్తున్న సుమారు 2000 ఎకరాలు ఎస్సీజెడ్ పేరుతో భూములను అధికారులు సేకరించే ప్రయత్నం చేస్తున్నారని రైతుల కష్టాలను అర్థం చేసుకొని ప్రభుత్వం పునఃపరిశీలించాలని వారు తహశీల్దార్కు తెలియజేశారు. అధికారులు తమ భాధలను అర్థం చేసుకోవాలని తామంతా పేదవారమని వ్యవసాయం లేకుంటే తామంతా ఇతర ప్రాంతాలకు వలసలు పోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. మాకు ఆభూములు తప్ప వేరే ఆస్తులు లేవని వ్యవసాయం లేకపోతే ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వలసలు పోయి జీవనం సాగించాల్సి వస్తుందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడనహళ్ళి, తురకవాండ్లపల్లి, జమ్మాన్పల్లి గ్రామల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అది ప్రమాదం కాదు.. ముమ్మాటికీ వైఎస్సార్సీపీ కుట్రే..!

- ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి- ఏడీఏ కార్యాలయంలో కాలిపోయిన రికార్డుల పరిశీలనలో టీడీపీ నాయకులు- తహశీల్దార్ను కలిసి వినతిపత్రం, పోలీసులకు పిర్యాదు చేస్తున్నట్లు వెల్లడి

ఉరవకొండ ఏడీఏ కార్యాలయంలో కాలిపోయిన రికార్డులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

ఉరవకొండ ఏడీఏ కార్యాలయంలో జరిగింది అగ్నిప్రమాదం కాదని దీని వెనుక వైఎస్సార్సీపీ కుట్ర దాగి ఉందని ప్రభుత్వం ఉన్నతస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండల అధ్యక్షులు ఎన్.విజయ భాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, ఏఎంసీ మాజీ ఛైర్మెన్లు డి.పురుషోత్తం, బి.సి.మారెన్న డిమాండ్ చేశారు. సోమవారం వారు ఏడీఏ కార్యాలయంలో కాలిపోయిన రికార్డులను పరిశీలించి ఏడీఏ పద్మజతో సమావేశమై ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవకతవకలు బయటపడుతాయనే వైఎస్సార్సీపీ హయాంలో పనిచేసిన అధికారులను అడ్డుపెట్టుకొని ఆ పార్టీ నాయకులు పథకం ప్రకారమే రికార్డులను దగ్ధం చేశారని ఆరోపించారు. ఈ కుట్రలో భాగస్వాములైన అధికారులను రాజకీయ నాయకులను కూడా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంటనష్ట పరిహారం, రాయితీ విత్తనాలు, పరికరాల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగాయని, విత్తనాలు, పరికరాలు కర్నాటకకు అక్రమంగా తరలిపోయాయని ఆ గుట్టు బయట పడకూడదనే రికార్డులను వైఎస్సార్సీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో ఆ పార్టీ నాయకులు దగ్ధం చేశారని ఆరోపించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధం జరిగినట్లే ఇక్కడ కూడా రికార్డులు దగ్ధంచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని తెలుస్తోందన్నారు. అనంతరం నాయకులు తహశీల్దార్ మహబూబ్బాషాను కలిసి సమగ్ర విచారణ జరిపించాలని విన్నవించారు. పోలీస్ స్టేషన్లో కూడా టీడీపీ పార్టీ తరపున పిర్యాదు చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.రామాంజినేయులు, బి.సుంకన్న,ఆమిద్యాల రాజశేఖర్, ఎం.వరప్రసాద్, బి.గోపాల్, కాలేనాయక్, సూరి, రామాంజినేయులు, బోస్ తదితరులు పాల్గొన్నారు.

24న తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, వంటా వార్పు

- కరపత్రాలు విడుదల చేసిన గాంధీ హరిజన హాస్టల్ కమిటీ, దళిత నాయకులు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

కరపత్రాలు విడుదల చేస్తున్న దళిత నాయకులు

పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ భూమి నష్టపరిహారం పరిష్కరించి స్థలాన్ని కబ్జా చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని నియోజకవర్గంలోని దళితులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని హాస్టల్ కమిటీ సభ్యులు, దళిత నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్బీ గెస్ట్ హౌస్లో వారు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1941లో ఉన్న విధంగానే గాంధీ హజరిన హాస్టల్ పేరును ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కుల సంఘాలు మద్దతు నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు విశ్రాంత సీడీపీవో ఎం.రామాంజినమ్మ, మీనుగ గోపాల్, పాల్తూరు ఆనంద్రాజు, కోనాపురం ఎర్రిస్వామి, మోపిడి వన్నూరుస్వామి, రాకెట్ల శ్రీరాములు, పెద్దముష్టూరు రామకృష్ణ, మధు ప్రసాద్, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, సురేంద్ర, కొత్తకోట వీరన్న, పొట్టిపాడు రాజశేఖర్, కడమలకుంట పురుషోత్తం, హావళిగి పోలమ్మ, మాజీ ఎంపీటీసీ బి.విజయ్కుమార్, ఎం.రామాంజినేయులు, గౌరమ్మ, చిన్నహోతూరు రాము, పి.సి.ప్యాపిలి కడప ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. కాగా వజ్రకరూరులోని రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద కరపత్రాలను కమిటీ సభ్యులు, చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, ప్యాపిలి కృష్ణ, బెంజిమన్, యేసన్న తదితరులు విడుదల చేశారు.

వై.రాంపురంలో వైభవంగా ఎర్రిత

09ATP27_09ATP27.qxd 17-03-2025 PM 10:33 Page 1

పల్లవి డాక్యుమెంట్ అండ్ వర్క్స్‌ను ప్రారంభించిన కాలవ భరత్..

రాయదుర్గం, మార్చి 17 ప్రభాతవార్త:

కార్యలయాన్ని రిబ్బన్‌కట్‌చేసి ప్రారంబిస్తున్న దృశ్యం

పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పల్లవి డాక్యుమెంట్ అండ్ వర్క్స్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్, సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున తదితరులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పల్లవి డాక్యుమెంట్ అండ్‌వర్క్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు భూ క్రమ విక్రయాలు చేపట్టడంలో అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ పత్రాలు తయారు చేయడం, ఈ స్టాంప్ పేపర్లు మరియు స్టాంప్ వర్క్స్ అగ్రిమెంట్ పత్రాలు అమ్మకం, మ్యారేజ్ రిజిస్ట్రేషన్, మార్టిగేజస్ తదితర సదుపాయాలు ప్రజలకు చేరువలో ఉండటాయన్నారు. ప్రజలకు చేరువలో ఉండటానికి ప్రజలకు అన్ని విధాలుగా సహాయపడడానికి పల్లవి డాక్యుమెంట్ అండ్ వర్క్స్ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిని పట్టణ మరియు మండల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కటిచేసి ప్రారంభించారు. అనంతరం డాక్యుమెంట్ కార్యాలయం వారు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు పనుపలేటి నాగరాజు, ఎఐఎస్ఎఫ్ ఆంజి, సిపిఐ నాయకులు నరసింహులు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ రికార్డుల తనిఖీ

అధ్యాపకులకు సూచనలు ఇస్తున్న దృశ్యం.

రాయదుర్గం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యశాఖ ఆదేశాలను సరించి ఇద్దరు అకడమిక్ ఆడిటర్స్ అయ్యన్న అర్థశాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ మరియు సూర్యనాగిరెడ్డి, బౌతిక శాస్త్ర అధ్యాపకులు యస్.వి.జి.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం, కళాశాలను సందర్శించి కళాశాలలో అన్ని విభాగాలలో విద్యా సంవత్సర నిర్వహణ అవసరమైన రికార్డులన్నింటిని తనిఖీ చేశారు. ప్రతి రికార్డును పరిశీలన చేస్తూ అవసరమైన సూచనలు ఇస్తూ అడిట్ నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాల గురించి డిజిటల్ తరగతులు, వర్చువల్ తరగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రిన్సిపల్ చాంబర్ నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి సారధ్యంలో ఎగ్జిట్ మీట్ ఏర్పాటుచేసి అధ్యాపక బృందానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే చర్యలు తప్పవు... తహాసీల్దార్

బెస్థ కులస్థులతో మాట్లాడుతున్న తహాసీల్దార్ నాగరాజు.

రాయదుర్గం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

పట్టణంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహాసీల్దార్ నాగరాజు తెలిపారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌లో బెస్థ కుల సంఘానికి చెందిన కొంత మంది గొల్లపల్లి దారిలో ఉన్న స్థలంలో తాము స్మశానాలు ఏర్పాటు చేసుకుంటామని కోరారు. అనంతరం తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ సున్నపురాళ్ల గుట్ట ప్రభుత్వ స్థలమని, భవిష్యత్తులో ఇతర కార్యక్రమాలకు వాడుకునేందుకు అవసరం చాలా ఉందని, ఆ స్థలాన్ని రిజర్వుగా ఉంచుతున్నట్లు ఆయన చెప్పారు. ఆ స్థలం కాదని మీరు మించి ఎందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మీ సమాధుల చుట్టూ రక్షణ గోడ ఏర్పాటు చేసుకుంటే ఎటువంటి ఇబ్బంది లేదని, ఖాళీ స్థలాల్లో శవాలను పూడ్చకూడదని వారికి సూచించారు. కాదని నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని, తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

విజయవంతమైన కంటి, గుండె ఆపరేషన్లు

పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త:

ఆపరేషన్లు చేయించుకున్న పేత ప్రజలు

పట్టణంలోని పలు ప్రాంతంలో ఉన్న పేద ప్రజలు లక్షలు వెచ్చించి ఆపరేషన్లు చేయించుకోలేరని, అలాంటి వారికి అండగా నిలబడేందుకు వారికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కర్నూలుకు చెందిన శ్రీ చక్ర ఆసుపత్రితో ఒప్పందం చేసుకుని కంటి సంబంధించిన, గుండెకు సంబంధించిన ఆపరేషన్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఉచితంగా చేయిస్తున్నారు. అమిలినేని యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా అందులో నేడు 24మంది కంటి, గుండె ఆపరేషన్లు పూర్తయ్యాయి. అందులో కూడా వారికి రవాణా ఖర్చులు కూడా ఎమ్మెల్యే అమిలినేని అందించి, ఇళ్లకు తన సిబ్బందిని పంపి వారి యోగక్షేమాలు కనుక్కుని వారి మందులు వాడుతున్నారా లేదా, మందులు ఉన్నాయా లేవా అంటూ ఆరా తీయడం కోసం తమ సిబ్బందిని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయని కళ్యాణదుర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నెంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు.

సజావుగా పది పరీక్షలు...!

ధర్మవరం,మార్చి17(ప్రభాతవార్త)

ఎగ్జామ్ సెంటర్ లోకి వస్తున్న విద్యార్థులు

ధర్మవరం పట్టణంలో సోమవారం జరిగిన పదోవ తరగతి పరీక్షలు సజావుగా జరిగాయి. మొత్తం 11 పరీక్షా కేంద్రాలలో 2,443 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 2430 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ1, రాజేశ్వరి, ఎంఈఓ2 గో పాలానాయక్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద డీఎస్పీ హేమంత్ కుమార్, వన్డేన్ సీఐనాగేంద్రప్రసాద్లు బందోబస్తును పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ధైర్యం చెప్పి వెళ్లారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ను పోలీసులు అమలు చేశారు.

ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

అమరాపురం మార్చి 17 ప్రభాతవార్త

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసిల్దారు

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలను ఏపీ ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను స్థానిక తహసీల్దార్ లక్ష్మీనరసింహ, ఎస్సై ఇషాక్ భాషాలు పరిశీలించారు. విద్యార్థులకు వసతుల గురించి ఆరా తీశారు. ఎండ తీవ్రంగా ఉండడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటివసతితో పాటు వెలుతురు, గాలి సక్రమంగా అంది విధంగా చొరవ తీసుకోవాలని తహసిల్దార్ లక్ష్మీనరసింహ పరీక్ష కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. మూడు సెంటర్ల నుండి 635 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఇందులో తొమ్మిది మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

అనారోగ్య బాధితునికి మదీన మసీదు కమిటి ఆర్థికసాయం...!

ధర్మవరం,మార్చి17(ప్రభాతవార్త)

బాధితునికి ఆర్థికసాయం అందిస్తున్న మదీన మసీదు కమిటి సభ్యులు

ధర్మవరం పట్టణంలోని రాజేంద్రనగర్లో నివాసముంటున్న మంగళలక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మదీన మసీదు కమిటి, మదీనా వెల్ఫేర్ ఆధ్వర్యంలో రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదీన మసీదుముతవల్లి నాగూరాస్సేన్, అయూబ్బాన్, టింకరాకాజా, ఇఆహి, చాంద్, అల్తాఫ్, సలీం, అమీర్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి...!

ఆర్డీఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ధర్మవరం,మార్చి17(ప్రభాతవార్త)

స్వచ్ఛభారత్ కార్మికులు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రదానకార్యదర్శి వెంకటేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లిపెద్దన్న సీఐటీయూ మండల కన్వీనర్ జేవి రమణలు ఆర్డీఓ మహేశ్ కు విన్నవించారు. సోమవారం వారు ఆర్డీఓను కలిసి స్వచ్ఛభారత్ కార్మికులు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు రూ.4వేలు గౌరవవేతనం ఇస్తూ, స్వచ్ఛభారత్ కార్మికులకు రూ.6వేలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిచుకుంటున్నారన్నారు. అదేవిధంగా పనిభారం కూడా మోపుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వారికి జీతభత్యాలుఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వారి వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని, పీఎఫ్, ఈ ఎస్ఐ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కోకన్వీనర్లు అయూబ్ ఖాన్,ఆదినారాయణ, సీఐటీయూనాయకులు ఎనొచ్చాషా, హైదర్వాలీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడు బి.జ్ఞానమూర్తికు పరామర్శ

- ఇంటికెళ్లిన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు బి.జ్ఞానమూర్తిను పరామర్శిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్ తదితరులు

గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది డిస్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు బి.జ్ఞానమూర్తిను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్ తదితరులు పరామర్శించారు. సోమవారం ఉదయం మోపిడి గ్రామానికి వెళ్లిన నాయకులు బి.జ్ఞానమూర్తితో మాట్లాడి ఆరోగ్యంపై ఆరా తీసి త్వరలోనే పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు మురళీ, వీరాంజినేయులు, రామాంజినేయులు నాయక్, రవికుమార్, శీనప్ప తదితరులు ఉన్నారు.

జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి అడుగులు

- లక్ష రూపాయల చొప్పున విరాళాలు ప్రకటించిన దాతలు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

నియోజవర్గంలో ని వజ్రకరూరు మండలం జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ పెద్దలు, దాతలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నిర్ణయించారు. సోమవారం ఆలయంలో కార్యనిర్వహణ అధికారి ఎ.క్రిష్ణయ్య అధ్యక్షతన, ఆలయ అభివృద్ధి ముఖ్య కార్యనిర్వాహకులు, సాగర్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత నరిశేటి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు దాతలు లక్ష రూపాయల చొప్పున ఆలయ అభివృద్ధికు విరాళాలను ప్రకటించారు. ప్రకటించిన విరాళాలను ఏప్రిల్ 10వ తేదీలోగా బ్యాంకు ఖాతాలో జమచేసి కార్యనిర్వహణ అధికారి ఎ.క్రిష్ణయ్య, ఎన్.రామకృష్ణ జాయింట్ చెక్ పవర్‌తో వాటిని వినియోగించుకోవాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సమావేశమైన వివిధ గ్రామాల భక్తులు

ధర్మవరం 6502 సర్వేనెంబరులో అక్రమాలపై విచారణ చేపట్టాలి...!

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నిరసన...!

ధర్మవరం,మార్చి17(ప్రభాతవార్త)

పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 6502 సర్వేనెంబరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఐ నాయకులు ముసుగుమధు రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గకార్యదర్శి ముసుగు మధు ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, ప్లంబర్స్ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ నిరసనలో ముసుగు మధు మాట్లాడుతూ...పట్టణంలోని పుట్టపర్తి ప్రదాన రహధారిలో 6502 సర్వేనెంబరులో రూ.50కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్ నాయకులు కుమ్మక్కై ఆ భూమిని అర్హులైన ప్లంబర్లకు అందకుండా తమ బినామీ పేర్లతో ఆభూమిని అంతా నొక్కేశారన్నారు.వీరికి అప్పటి తహసీల్దార్ రమేశ్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారన్నారు. 6502లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపేసి అందులో విచారణ జరిపించి వాటిని రద్దుచేయాలన్నారు. ఈ ధర్నాలో సీపీఐనాయకులు రవికుమార్, రమణ,పెద్దన్న, నాగభూషణ, ప్లంబర్స్ గోవిందురాజు, తాజ్, సుబ్బయ్య, రామకృష్ణ, శ్రీరామ లీలు, నాగరాజు, మనోహర్, బాబావలి, మసూద్, మస్తాన్, కేశవ, రామాంజి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మొదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

- తొలిరోజు పరీక్షకు 30 విద్యార్థుల గైర్హాజరు

పరీక్షా కేంద్రంలోకి వెళుతున్న విద్యార్థులు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలో 5 సెంటర్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాన్నం 12.45 గంటల వరకు జరుగనుండగా ఉదయం 8 గంటల సమయానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం కనిపించింది. తొలిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్షకు ఐదు సెంటర్లకుగాను 1,099 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30 మంది గైర్హాజరుకాగా 1,069 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65072) 248 మంది విద్యార్థులకుగాను ఆరుగురు గైర్హాజరుకాగా 242 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 243 మంది విద్యార్థులకుగాను 8 మంది గైర్హాజరుకాగా 235 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 186 మంది విద్యార్థులకుగాను 8 మంది గైర్హాజరుకాగా 178 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 183 మంది విద్యార్థులకుగాను ఇద్దరు గైర్హాజరుకాగా 181 మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 231 మందికిగాను ఆరుగురు గైర్హాజరుకాగా 225 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేయగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బోడె రామచంద్ర యాదవ్ అరెస్టు దారుణం

- బీసీవై పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా 'వెంకన్నకు విన్నవిద్దాం' పేరుతో పాదయాత్రగా సోమవారం తిరుమల వెళ్లిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్‌ను అరెస్టు చేయడం దారుణమని ఆ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ అన్నారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బోడె రామంచంద్రయాదవ్ తిరుమల ఆలయ పవిత్రత దెబ్బతినకుండా ఉండేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయన్ను కూటమి ప్రభుత్వం బలవంతంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనకు ఏమి జరిగినే ప్రభుత్వానిదే బాధ్యతన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి హిందూవుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు.

లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.2 లక్షలు విలువైన పరికరాలు అందించిన ఉరవకొండ కెనరా బ్యాంకు

-ధన్యవాదాలు తెలిపిన ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

పరికరాలను చూపుతున్న ఆలయ ఈఓ సాకే రమేష్‌బాబు, కెనరా బ్యాంకు అధికారులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసిం హస్వామి ఆలయానికి కెనరా బ్యాంకు ఉరవకొండ బ్రాంచి వారు భక్తుల సౌకర్యార్థం 2 లక్షల రూపాయలు విలువచేసే రెండు టెంటో ఫైటర్ 150 లీటర్ల నీటి సామర్థ్యంగల కూలర్లను, ఫ్లడ్‌లైట్లను, వైరింగ్‌సామాగ్రిను అందజేశారని ఆలయ కార్యనిర్వ హణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. సోమవారం ఆలయానికి వచ్చిన బ్యాంకు అధికారులు సోషల్ రెస్పాన్సిబిలిటీ గ్రాంటు కింద తమకు సామాగ్రి ను అప్పగించారన్నారు. ఈ సందర్భంగా ఈవో బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జి.వి.కిషోర్, సిబ్బంది బి.రంగనాథ్, విజయ్, ఆలయ సిబ్బంది దీపక్ పాల్గొన్నారు.

క్యాన్సర్, టీబీ వ్యాధులపై అవగాహన గోడపత్రాలు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సత్య సాయి జిల్లా వైద్యము మార్చ్ 17 ప్రభాతవార్త:

క్యాన్సర్, టీబీ వ్యాధుల నియంత్రణ గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జిల్లాలో క్యాన్సర్, టీబీ వంటి ప్రాణాంతక వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాధుల నివారణ, గుర్తింపు, చికిత్సా మార్గాలపై అవగాహన కల్పించే గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఫైరోజా బేగం పాల్గొని, క్యాన్సర్, టీవీ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు సూచనలు, సలహాలు అందించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చని ఆమె వివరించారు.అదనంగా, మధుమేహ వ్యాధిగ్రస్తులు, వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డీఎంహెచ్ఓ ప్రత్యేకంగా సూచించారు. ఆహార నియంత్రణ, వ్యాయామం, మందుల వినియోగం, జీవితశైలి మార్పులు, స్ట్రెస్ తగ్గింపు, రెగ్యులర్ మెడికల్ చెకప్‌లు, గుండె సంబంధిత సమస్యలు, కాళ్ల సంరక్షణ, కంటి సమస్యలు, మూత్రాశయ సమస్యలు, నిద్రలో మార్పులు వంటి పది ముఖ్యమైన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

డాక్టర్ కిరణ్ నీ వృత్తికి రాజీనామా చేసి రాజకీయాలు చేసుకో

పావగడ, మార్చి 17 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న బి.జె.పి నాయకులు

బిజెపి తాలూకా అధ్యక్షుడు అశోక్ తీవ్ర ఆగ్రహం పావగడ ప్రభుత్వాసుపత్రిలో దాదాపు 16 మందికి పైగా వైద్యులు ఉండాల్సిన చోట కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని దీనికి కారణం డాక్టర్ కిరణ్ అని తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయాలు చేయాలనుకుంటే నీ వృత్తికి రాజీనామా చేసి రాజకీయాలలో పనిచేయాలని నీవు పెట్టే ఇబ్బందులకు తట్టుకోలేక వైద్యులు ఎవరూ ఉండడం లేదని డాక్టర్ కిరణ్ పై బిజెపి తాలూకా అధ్యక్షుడు అశోక్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుఎత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ధర్నానిర్వహించారు. ఈధర్నాఉద్దేశించి కాండ్రఅశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినా పావగడకు మాత్రం మొండి చేయి చూపించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని అంబులెన్స్‌లకు డీజిల్‌కు కూడా డబ్బులు లేవన్నారు. ఇక్కడ ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరతే కాకుండా మందుల కొరతతో కూడా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనరల్ ఆస్పత్రికి సంవత్సరానికి కోటి 50 లక్షలు రూపాయలు వస్తాయని అవి ఏమైనట్లని ప్రశ్నించారు రాజకీయాల చేయాలనుకునే అధికారులు తమ వృత్తికి రాజీనామా చేసి రాజకీయాలు చేసుకోవచ్చన్నారు త్వరలోనే రెడ్ బుక్‌ను ఓపెన్ చేస్తామని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కిరణ్ నుంచే ఇక్కడికి వైద్యులు రాలేదని వెంటనే డాక్టర్ కిరణ్ ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు త్వరలోనే వైద్యులను నియమించకపోతే అనిర్దిష్టకాల ప్రతిభటన చేపడతామని హెచ్చరించారు రవి మాట్లాడుతూ.. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ కిరణ్ నియంతృత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నందునే ఇక్కడికి వైద్యులు ఎవరూ రాలేదని మండిపడ్డారు. డాక్టర్ జి.వెంకట్రామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో రాష్ట్రాన్ని దివాలావైపు నడిపిస్తుందని విమర్శించారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. తక్షణమే ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ వరదరాజులకు అందజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాధవరెడ్డి, శ్రీరామ గుప్తా, కోటగుడ్డం నారాయణప్ప, శివకుమార్ డి సాకేలా, సుమన్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమరాల ఏర్పాటుకు ఆర్థిక చేయూతను అందించండి... డిఎస్పీ రవిబాబు

రాయదుర్గం, మార్చి 17 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ రవిబాబు.

సీసీ కెమరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ సాధ్యమని, సీసీ కెమరాల ఏర్పాటుకు ఆల్‌మర్చెంట్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక చేయుతలను అందించాలనాలని కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్లో సోమవారం ఆల్‌మర్చెంట్ అసోసియేషన్ సభ్యులతో సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళ్యాణదుర్గం డిస్పీ రవిబాబు మాట్లాడుతూ నేరాలు, ఘోరాల నియంత్రణలో భాగంగా పట్టణంలో వివిధ కూడలీల్లో సీసీ కెమరాలు ఏర్పాటుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. చోరీలకు, ఘోరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకోవడానికి నేరాల నియంత్రణకు సీసీ కెమరాల నిఘాతో స్వస్తి చెప్పవచ్చన్నారు. గతంలో సీసీ కెమరాల నిఘాతో అఘాంతాలను అదుపులోకి తీసుకోవడం బాధితులకు న్యాయం జరిగిందన్నారు. పట్టణంలోని ఆల్‌మర్చెంచ్ సభ్యులు స్పందిస్తూ గతంలో కూడా సీసీ కెమరాల ఏర్పాటకు ఆర్థిక చేయూతను అందించామని, అయితే కాలక్రమేనా అవి పనిచేయక నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తు చేశారు. పట్టణంలోని మేధావులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు అందరూ చేయూత అందించేలా సీసీ కెమరాల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆల్‌మర్చెంట్ అసోసియేషన్ సభ్యులు అందరూ సీసీకెమరాల ఏర్పాటుకు ప్రతి ఒక్

18-3pg10exM.qxd:18-3pg10exM.qxd 18/03/25 10:19 PM Page 1

ఐపిఎల్ 2025లో డేంజరస్ ప్లేయర్లు

బరిలో బౌలర్లకు చుక్కలే

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఐపిఎల్ వేదిక సిద్ధమవుతోంది. అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఐపిఎల్-2025 సీజన్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఈ నెల 22న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడి యంలో జరిగే మ్యాచ్‌తో ఈ సీజను ప్రారంభ మవుతుంది. ఈ సీజన్‌లో ఐదుగురు డేంజరస్ ప్లేయర్లు రంగంలోకి దిగుతున్నారు. ఐపిఎల్‌లో అందరి దృష్టి ఎడమచేతి వాటం తుఫాన్ బ్యాట్స్‌మన్, చురుకైన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌పై ఉంటుంది. ఐపిఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27 కోట్లకు కొనుగోలు చేయడమే కాకుండా కెప్టెన్సీ కూడా కట్టబెట్టింది. కెప్టెన్సీతో పాటు, రిషబ్ కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకో నున్నాడు. అతడు 111 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 35.31 సగటుతో 3284 పరుగులు చేశాడు. రిషబ్ పంత్ ఐపిఎల్‌లో 1 సెంచరీ, 18 హాఫ్ సెంచరీలు చేశాడు. తన ఐపిఎల్ కెరీర్‌లో వికెట్ల వెనుకాల 75 క్యాచ్‌లు పట్టడమే కాకుండా, రిషబ్ 23 స్టంపింగ్‌లు కూడా చేశాడు. ఇప్పుడు కూడా బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో ఉన్నాడు. అలాగే శ్రేయాస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మెగా వేలంలో శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ 2024లో శ్రేయాస్ తన కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే తదుపరి నైట్ రైడర్స్, శ్రేయాస్ విడిపోయారు. శ్రేయాస్ గొప్ప ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ తరపున శ్రేయాస్ 5 మ్యాచ్‌ల్లో 48.60 సగటుతో 243 పరుగులు చేశాడు. ఈ పరిస్థితిలో శ్రేయాస్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా ప్రపంచ కప్ విజేత కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఈ ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గాయం కారణంగా ఆస్ట్రేలియా తరపున ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడలేకపోయాడు. కమ్మిన్స్ ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్ మాత్రమే కాకుండా, తెలివైన కెప్టెన్ కూడా. కమ్మిన్స్ కెప్టెన్సీలో సన్‌రైజర్స్ ఐపిఎల్ 2024 ఫైనల్‌కు చేరుకుంది. కానీ, టైటిల్ మ్యాచ్‌లో, కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. గత ఐపిఎల్ సీజన్‌లో పాట్ కమిన్స్ 18 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు సన్‌రైజర్స్‌ను ఛాంపియన్‌గా మార్చడానికి పాట్ కమ్మిన్స్ పట్టుదలతో ఉన్నాడు. మరో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్ర స్పిన్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. ఈ యువ ఆటగాడు ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో తనదైన ముద్ర వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ తరపున రచిన్ 4 మ్యాచ్‌ల్లో 65.75 సగటుతో 263 పరుగులు చేశాడు. ఇటువంటి నేపథ్యంలో రచిన్ ఈ ఐపిఎల్‌లో తన బ్యాట్‌తో తుఫాను సృష్టించే పనిలో పడ్డాడు. మెగా వేలంలో రచిన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.4 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై తరపున రచిన్ రవీంద్ర నంబర్3 స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన 24 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఉమర్జాయ్ ఈ ఐపిఎల్‌లో బంతి, బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. అజ్మతుల్లా తుఫాన్ బ్యాటింగ్‌తో పాటు, ప్రాణాంతకమైన ఫాస్ట్ బౌలింగ్‌లో కూడా నిష్ణాతుడు. మెగా వేలంలో, అతడిని పంజాబ్ కింగ్స్ రూ.2.4 కోట్లకు కొనుగోలు చేసింది.

మాస్టర్స్ లీగ్ ఛాంపియన్‌గా భారత్

మరోసారి అదరగొట్టిన మాస్టర్ బ్లాస్టర్

వెస్టిండీస్‌పై 6 వికెట్ల తేడాతో టైటిల్ గెలుపు

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 ఫైనల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి తొలిసారి భారత్ టైటిల్ గెలుచుకుంది. దీంతో ఇండియా మాస్టర్స్ క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించినట్లయింది. అంబటి రాయుడు 74 పరుగులతో అద్భుతంగా ఆడగా, యువరాజ్ సింగ్, స్టూవర్ట్ బిన్నీ కలిసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. వెస్టిండీస్ 148/7 స్కోరు చేయగా, వినయ్ కుమార్ 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 149 పరుగుల లక్ష్యాన్ని ఇండియా 17.1 ఓవర్లలోనే ఛేదించింది. అంబటి రాయుడు తన అద్భుతమైన బ్యాటింగ్‌తో (50 బంతుల్లో 74 పరుగులు, 9 ఫోర్లు, 3 సిక్సులు) విజయాన్ని సునాయాసంగా అందించాడు. యువరాజ్ సింగ్ (13 నాటౌట్), స్టూవర్ట్ బిన్నీ (15 నాటౌట్) కలిసి చివర్లో జట్టును విజయతీరానికి చేర్చారు. టాస్ గెలిచి బ్రియాన్ లారా నేతృత్వంలోని వెస్టిండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇండియా బౌలర్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టును 148/7 స్కోరుకే పరిమితం చేశారు. వినయ్ కుమార్ (3 ఓవర్లు, 26 పరుగులు, 3 వికెట్లు), షాబాజ్ నదీమ్ (4 ఓవర్లు, 12 పరుగులు, 2 వికెట్లు) తో ఈ ఇద్దరూ కీలక వికెట్లు తీసి వెస్టిండీస్ జట్టును 150 పరుగుల కంటే తక్కువకే పరిమితం చేశారు. వెస్టిండీస్‌లో లెండిల్ సిమ్మన్స్ (41 బంతుల్లో 57), డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) తప్ప ఎవరూ బాగా రాణించలేకపోయారు. చివర్లో సిమ్మన్స్, దినేష్ రామ్‌దిన్ (12 నాటౌట్) కలిసి 61 పరుగుల భాగస్వామ్యం అందించినా, పెద్ద స్కోరు చేయడంలో వెస్టిండీస్ విఫలమైంది. ఈ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ 18 బంతుల్లో 25 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. బ్రియాన్ లారా తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడంతో, డ్వేన్ స్మిత్ (35 బంతుల్లో 45) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఒకానొక దశలో వెస్టిండీస్ మాస్టర్స్ 180+ స్కోరు చేయగలదనిపించింది. కానీ వినయ్ కుమార్, నదీమ్‌జంటకలిసి విండీస్ బ్యాటింగ్ యూనిట్‌ను నిలువరించాయి. వినయ్ తొలుత బ్రియాన్‌లారా (6)ను అవుటచేసి, చివర్లో టాప్ స్కోరర్ లెండిల్ సిమ్మన్స్ వికెట్‌తీసి మ్యాచ్‌ను భారత్‌కు మళ్లించాడు. నదీమ్ స్మిత్‌ను అవుట్ చేయడంతో, విండీస్ 150 పరుగులలోపే ఆగిపోయింది.

పాకిస్థాన్‌లో మహిళల వన్డే వరల్డ్ కప్

వచ్చే నెల 9 నుండి 19 వరకూ టోర్నీ

న్యూఢిల్లీ: ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో జరిగింది. ఇప్పుడు ఈ దేశం వచ్చే నెలలో మరో పెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతోంది. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయర్ షెడ్యూల్‌ను ఐసిసి ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నమెంట్ లాహోర్‌లోని రెండు మైదానాల్లో జరుగుతుంది. మొదటి మ్యాచ్ ఏప్రిల్ 9న, ఫైనల్ అదే నెల 19న జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో 6 జట్లు పాల్గొంటాయి. అందులో రెండు జట్లు అక్టోబర్, నవంబర్‌లో భారతదేశంలో జరిగే ప్రధాన ఈవెంట్‌కు అర్హత సాధించాలి. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (2022-25)లో టాప్ 6లో నిలిచి ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆతిథ్య భారతదేశం ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో నాలుగు పూర్తి సభ్య దేశాలు బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ అసోసియేట్ దేశాలు స్కాట్లాండ్, థాయిలాండ్‌లతో కలిసి పోటీపడతాయి. ఈ టోర్నమెంట్ 15 మ్యాచ్‌లను కలిగి ఉంటుంది. ఐసిసి ఉమెన్స్ ఛాంపియన్ షిప్‌లో బంగ్లాదేశ్, ఐర్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్ ఏడవ నుండి పదో స్థానంలో నిలిచి క్వాలిఫయర్స్‌కు చేరుకున్నాయి.

వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ సెమీఫైనల్లో అల్‌కరాజ్ ఓటమి

న్యూఢిల్లీ: హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో బరిలోకి దిగిన ప్రపంచ మూడో ర్యాంకర్ కార్లోస్ అలకరాజ్‌కు నిరాశ ఎదురైంది. గత రెండేళ్లు చాంపియన్‌గా నిలిచిన అలకరాజ్ ఈసారి సెమీఫైనల్లోనే ఇంటిదారిపట్టాడు. ప్రపంచ 14వ ర్యాంకర్, బ్రిటన్ ప్లేయర్ జేక్ డ్రేపర్ అద్భుత ఆట తీరుతో అలకరాజ్ ఆట కట్టించి తన కెరీర్‌లో తొలిసారిగా మాస్టర్స్ సిరీస్‌టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సాధించాడు. కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల సింగిల్స్ రెండో సెమీఫైనల్లో 13వ సీడ్ డ్రేపర్ 6-1,0-6,6-4తో రెండో సీడ్ అలకరాజ్‌ను బోల్తా కొట్టించాడు. ఈ విజయంతో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ విడుదలచేసినర్యాంకింగ్స్‌లో డ్రేపర్ తొలి సారి టాప్-10లోకి దూసుకువచ్చాడు. 23 ఏళ్ల డ్రేపర్ గత ఏడాది వియన్నాఓపెన్, స్టుట్‌గార్ట్‌ఓపెన్లలో విజేతగా నిలిచాడు. ఫైనల్లో 12వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూనేతో డ్రేపర్ తలపడను న్నాడు. తొలి సెమీఫైనల్లో ప్రపంచ 13వ ర్యాంకర్ రూనే 7-5, 6-4తో ఐదోసీడ్, రష్యాకుచెందిన మెద్వెదెవ్‌పై గెలిచాడు. అలక రాజ్‌పై డ్రేపర్ ఈసారి పూర్తి ఆధిపత్యం కనబరిచాడు.

ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌గా నోరిస్

న్యూఢిల్లీ: గత సీజన్‌ను గెలుపుతో ముగించిన మెక్లారెన్ టీమ్ డ్రైవర్ లాండో నోరిస్ కొత్త సీజన్‌ను కూడా విజయంతో ప్రారంభించాడు. ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్‌ల భాగంగా 2025 ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్‌కు సంబంధించి మల్‌బోర్న్‌లో జరిగిన తొలి రేసు ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో బ్రిటన్‌కు చెందిన 25 ఏళ్ల లాండో నోరిస్ చాంపియన్‌గా నిలిచాడు. పోల్ పొజిషన్‌తో రేసును ఆరంభించిన నోరిస్ నిర్ణీత 57 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1గంట 42 నిమిషాల 06.304 సెకన్లలో పూర్తిచేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. గత నాలుగేళ్లుగా ప్రపంచ టైటిల్ సాధిస్తున్న వెర్‌స్టాపెన్ రెండో స్థానంలో నిలిచాడు. వెర్‌స్టాపెన్ రేసును 1 గంట 42 నిమిషాల 07.199 సెకన్లలో ముగించాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందాడు. 1987లో ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి మొదలు కాగా, ఈ రేసు కంటే ముందు వరకూ ఫెరారీ జట్టు డ్రైవర్లు అత్యధికంగా 11 సార్లు విజేతగా నిలిచారు. అయితే ఈసారి ఫెరారీ జట్టుకు ఈ రేసు కలిసి రాలేదు. తొలిసారి ఫెరారీ జట్టు తరఫున బరిలోకి దిగిన మాజీ వరల్డ్ చాంపియన్ లూయిస్ హామిల్టన్ 10వ స్థానంలో నిలువగా, మరో డ్రైవర్ చార్లెస్ లెక్‌లెర్క్ 8వ స్థానాన్ని సంపాదించాడు. కాగా 2010తర్వాత తొలిసారి ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రికి వర్షం అంతరాయం కలిగించింది. వాన కారణంగా ఈ రేసుకు మూడు సార్లు బ్రేక్ పడింది. మూడు సార్లు ట్రాక్‌పై సేఫ్టీ కార్లు వచ్చాయి. తొలి ల్యాప్ పూర్తికాక ముందే ముగ్గురు డ్రైవర్లు కార్లోస్ సెయింజ్ (విలియమ్స్), జాక్ డూ హాన్ (ఆల్ఫాన్), ఐజాక్ హద్జార్ (రేసింగ్ బుల్స్) రేసు నుంచి వైదొలిగారు. ఫార్మేషన్ ల్యాప్‌లో హద్జార్ తప్పుకోగా, తొలి ల్యాప్‌లో పరస్పరం ఢీకొట్టు కోవడంతో గత ఏడాది ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో విజేతగా నిలిచిన సెయింజ్‌తోపాటు, డూహాన్ నిష్క్రమించాడు. ఆతర్వాత అలోన్సో (ఆస్టన్ మార్టిన్) 32వ ల్యాప్‌లో, గాబ్రియేల్ బొర్టోలెటో (కిక్ సాబెర్) 45వ ల్యాప్‌లో, లియామ్ లాసన్ (రెడ్‌బుల్) 46వ ల్యాప్‌లో తప్పుకున్నారు.

వాణిజ్యం

పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్లు రైటాఫ్..

న్యూఢిల్లీ, మార్చి 17: గడచిన పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు రైటాఫ్ చేసినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడిం చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.2,36,265 కోట్లు సాంకేతికంగా రద్దు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2014-15 ఆర్థిక సంవత్సరం లో కనిష్టంగా రూ.58,786 కోట్ల మొండి బాకీలను రైటాఫ్ చేసినట్లు పేర్కొన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,270 కోట్లు, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,324 కోట్లు చొప్పున బ్యాంకులు రద్దు చేసినట్లు తెలిపారు. భారత రిజర్వ్ బ్యాంకు మార్గదర్శ కాలు, బ్యాంకు బోర్డులు ఆమోదించిన విధానం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిరర్థక ఆస్తులను (ఎన్‌పిఎ) బ్యాంకులు రైటాఫ్ చేస్తాయంటూ ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రైటాఫ్ చేసినంత మాత్రాన రుణ గ్రహీతలకు ఊరట కల్పించినట్లు కాదని చెప్పారు. రుణాల తిరిగి వసూలుకు బ్యాంకులు వివిధ మార్గాలను అనుసరిస్తాయని తెలిపారు. సివిల్ కోర్టుల్లో దావా వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, ఎన్‌సిఎల్‌టి ఆశ్రయించడం వంటి పద్ధతులను అనుసరిస్తా యని తెలిపారు. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం, 2024డిసెంబరు 31నాటికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు 29 కంపెనీలను ఎన్‌పిఎలుగా గుర్తించినట్లు మంత్రి తెలిపారు. వాటిలో ప్రతి ఒక్కటి రూ.1000 కోట్లకు పైగా బకాయిలు కలిగి ఉన్నాయని చెప్పారు. వీటి విలువ రూ.61,027 కోట్ల పైమాటేనని తెలిపారు. మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ 8వ వేతన కమిషన్‌ను ఏర్పాటు చేశామని, సిఫార్సులు ఆధారంగా ఆర్థికంగా ఎంత మేర ప్రభావం పడుతుందనేది తెలుస్తుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

'ఆర్థికవృద్ధికి ఈ రెండే కీలకం'

న్యూఢిల్లీ, మార్చి 17: భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వృద్ధి సాధించా లంటే బలమైన ప్రైవేట్ మూలధన వ్యయం, వినియోగం పెరగాలని భారతీయస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. రూ.52 లక్షల కోట్లకుపైగా డిపాజిట్లున్న ఎస్‌బిఐ బ్యాంకుకు ఈయన ఇటీవల చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఓ ఇంటర్వ్యూలో ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియ చేస్తూ, భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తూ వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న కొన్ని రంగాల్లో ప్రైవేటు మూలధన వ్యయం జరుగుతుండగా, ఉక్కు, సిమెంట్ వంటి కీలక పరిశ్రమలు పెట్టుబడులకు ముందుండాలని శెట్టి సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి ఈ రంగాలు కీలకమని చెప్పారు. ప్రస్తుత త్రైమాసిక ఆర్థిక గణాంకాలు వృద్ధికి కీలకమైన వస్తు వినియోగంలో సానుకూల ధోరణిని సూచిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

భారతదేశం అర్థవంతమైన పురోగతిని సాధించడానికి 8శాతం జిడిపి వృద్ధి రేటు అవసరమని నొక్కి చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి వినియోగం పెంపు, ప్రైవేట్ రంగ పెట్టుబడుల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థ పెరుగుదలపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టారిఫ్ సంబంధిత సమస్యల కారణంగా ఆర్థిక వ్యవస్థలో ప్రతికూలతలు నెలకొంటాయని భావించడం లేదని వివరించారు.

5జి ఇన్నోవేషన్ హ్యాకథాన్ 2025 ప్రకటించిన డాట్

ముంబై, మార్చి 17: 5జి టెక్నాలజీని ఉపయోగిం చి వినూత్న నమూనాలను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా ఆరు నెలల ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ టెలికమ్యూనికేషన్స్ విభాగం (డాట్) ప్రారంభిం చింది. ఈ ప్రోగ్రామ్ ఆయా సంస్థలకు మార్గ దర్శకత్వం, నిధులు, 5జి యూజ్ కేస్ ల్యాబ్ లకు ప్రాప్యతనుఅందిస్తుంది. ఇందులో పాల్గొనే వారికి మేథో సంపత్తి హక్కులు సహాయంతో సహా వాణిజ్యీకరణకు అదనపు మద్దతు లభి స్తుంది. హ్యాకథాన్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణు లకు తెరిచి ఉంటుంది. 100 కంటే ఎక్కువ 5జి యూజ్ కేస్ ల్యాబ్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది. పాల్గొనేవారు దూరదృష్టి ఆలో చనలను స్కేలబుల్ టెక్నాలజీలుగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. ఈ హ్యాకథాన్ ఎఐ-ఆధారిత నెట్‌వర్క్‌నిర్వహణ, ఐఒటి-ఆధారిత పరిష్కా రాలు, 5జి ప్రసారం, స్మార్ట్ హెల్త్, వ్యవసా యం, పారిశ్రామిక ఆటో మేషన్, నాన్-టెరెస్ట్రి యల్ నెట్‌వర్క్‌లు (ఎన్‌టిఎన్), డి2ఎం, వి2ఎక్స్, క్వాంటం కమ్యూనికేషన్ వంటి కీలకమైన 5జి అప్లికేషన్ లపై దృష్టిసారించిన ప్రతిపాదనలను ఆహ్వాని స్తుంది. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్క రించడానికి నెట్‌వర్క్ స్లైసింగ్, సర్వీస్ నాణ్యత, కాల్-ఫ్లో దృశ్యాలు వంటి 5జి లక్షణాలను ఉపయోగించుకోవాలని పాల్గొనేవారిని ఇందులో ప్రోత్సహిస్తారు. అలాగే 5జి ఇన్నోవేషన్ హ్యాక థాన్ 2025లో పాల్గొనే వారు తమ ఆవిష్క రణలను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడడానికి హ్యాకథాన్ మద్దతు అంది స్తుంది. హ్యాకథాన్ అనేక దశల్లో జరుగుతుంది. ప్రతి ఒక్కటి ప్రతిపాదన సమర్పణ నుంచి తుది మూల్యాంకనం వరకు ఆలోచనలను పెంపొం దించడానికి, అభివృద్ధి చేయడానికి జాగ్రత్తగా రూపొందించబడింది.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, మార్చి 17: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగి సాయి. గత వారం నష్టాల్లో ట్రేడయిన సూచీలు, ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. అంతర్జా తీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటో మొబైల్ షేర్లలో కొనుగోళ్లు, సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 341.04 పాయింట్లు లాభపడి 74,169.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111.55 పాయింట్లు పెరిగి 22,508.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం లో రూపాయివిలువ 23పైసలు పెరిగి రూ.86.82 గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డా యి. ఐటిసి, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

కంపెనీ సెక్రటరీగా కెరీర్

సంపన్నమైన కెరీర్ ను అభివృద్ధి చేయడానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన మార్గాలలో ఒకటి కంపెనీ సెక్రటరీ కోర్సును కొన్సాగంచడం, ఎందుకంటే ఇది అధిక సాయి గౌరవం మరియు ఉద్యగ సంతృప్తిని తెస్తుంది.

విద్యయర్హత కలిగిన సెక్రటరీలు **ఎంప్లాయిమెంట్**లో ఉండటానికి ఎంచుకోవచ్చు లేదా సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ తీసుకోవచ్చు మరియు **స్వతంత్ర ప్రాక్టీస్ కంపెనీ సెక్రటరీ** కావచ్చు.

కంపెనీల చట్టం 2013 ఒక సంస్థలోని కంపెనీ సెక్రటరీలకు **కీ మేనేజిరియల్ పర్సనల్** (కెఎంపి) ప్రత్యేక హూదాను కల్పించింది, వారితో పాటు ఎండి, సిఇఒ, మేనేజర్, హూల్ టైమ్ డైరెక్టర్ (లు) మరియు సిఎఫ్ ఒ లతో గౌరవప్రదమైన గుర్తింపు లభిస్తుంది. కంపెనీల చట్టం 2013, ప్రాక్టీస్ చేసే కంపెనీ కార్యదర్శి ద్వారా **సెక్రటేరియల్ ఆడిట్‌ను** కూడా తప్పనిసరి చేస్తుంది, ఇది వారి పాత్రను మరింత విస్తృతంగా మరియు సమ్మిళితంగా చేస్తుంది.

రిస్క్ మేనేజ్‌మెంట్ అండ్ మిటిగేషన్, ఈఎస్ జీ, వాల్యుయేషన్, దివాలా, సోషల్ ఆడిట్, విలీనాలు, కొనుగోళ్లు, ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్, రిప్రజెంటేషన్ సర్వీసెస్ తదితర రంగాల్లో కంపెనీ సెక్రటరీలకు విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐ.సి.ఎస్.ఐ), భారతదేశంలో కంపెనీ కార్యదర్శి సభ్యత్వాన్ని ఇచ్చే ఏకైక ప్రధాన జాతీయ ప్రొఫెషనల్ బాడీ, కంపెనీ సెక్రటరీస్ యాక్ట్, 1980 కింద ఏర్పాటైన ఈఐసీఎస్ఐ భారత దేశంలో కంపెనీ సెక్రటరీల వృత్తిని నియంత్రించడానికి మరియు అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

ఐసిఎస్ఐ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ మరియు నోయిడాలో ఉంది. ఐసీఎస్ఐకి న్యూఢిల్లీ, కోల్కతా, చెన్నై, ముంబైలలో 4 ప్రాంతీయ కార్యాలయాలు, భారతదేశంలో 73 చాప్టర్ కార్యాలయాలు, నవీ ముంబై, హైదరాబాద్, కోల్కతాల్లో 3 కార్పొరేట్ గవర్నెన్స్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్లు, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, యూఏఈ, యూకే, యూఎస్ఏల్లో 6 ఓవర్సీస్ సెంటర్లు ఉన్నాయి.

అర్హత మరియు రిజిస్ట్రేషన్ :

రిమోట్ ప్రాక్టర్డ్ విధానంలో ఏడాదికి 4 సార్లు నిర్వహించే కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఎంట్రన్స్ టెస్ట్ (సీఎస్ఈఈటీ) రాయడం ద్వారా ఏదైనా స్ట్రీమ్ (ఫైన్ ఆర్ట్స్ మినహా) విద్యార్థులు కంపెనీ సెక్రటరీ కోర్సులో చేరవచ్చు. **సీఎస్ఈఈటీ (CSEET)** లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

కంపెనీ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. **గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు మరియు ఐసీఏఐ (ICAI)/ఐసీఎంఏఐ (ICMAI)** లో ఫైనల్ పాస్ అయిన విద్యార్థులకు సీఎస్ఈఈటీ నుంచి మినహాయింపు ఉంది. సీఎస్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఉత్తీర్ణత సాధించిన తర్వాత విద్యార్థులు సీఎస్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ చేరవచ్చు.

శిక్షణ మరియు ఆర్థిక సహాయం :

ఐసిఎస్ఐ సిఎస్ కోర్సు మెటీరియల్‌ను అందిస్తుంది మరియు దాని ప్రాంతీయ మరియు చాప్టర్ కార్యాలయాలలో తన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంది. ఉచిత ఆన్‌లైన్ క్లాసులు, ప్రముఖ అధ్యాపకుల లెక్చర్లు, రియల్ టైమ్ డౌట్ క్లియరింగ్‌ను కూడా నిర్వహిస్తోంది.

విద్యార్థులు ఐసిఎస్ఐలో వివిధ శిక్షణా కార్యక్రమాలను పొందుతారు మరియు వారి ప్రధాన